www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 229 గురువారం, మే 14, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

- ఫ్యూచర్ సిటీలో ఊబర్ కార్పొరేట్ ఆఫీస్
- సిఎం రేవంత్‌రెడ్డితో భేటీలో సిఇవో దారా ఖోస్రోషాహి వెల్లడి



**హైదరాబాద్,మే 13 :** హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు. భారత్ ఫ్యూచర్ సీటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబర్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్

మిగతా2లో...

# బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు



- పశువుల అక్రమ రవాణాపై నిఘా
- రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టుల ఏర్పాటు
- ఘర్షణలు తలెత్తకుండా కఠిన చర్యలకు ఆదేశం
- అధికారులతో డిజిపి సివి ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,మే 13 :** ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను డిజిపి సివి ఆనంద్ ఆదేశించారు. అలాగే సోషల్ మీడియాలో పుకార్లు పుట్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణెళి లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పశు సంవర్ధక శాఖ సెక్రటరీ కే. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని

మిగతా2లో...

# బండి భగీరథ్ అరెస్ట్ తప్పదు

- ఆయనను రక్షించాల్సిన అవసరం మాకేముంది
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్,మే 13 :** పోక్సో కేసులో ఆరోపణలు రాగానే అరెస్ట్ చేయాలని.. చట్టం ప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు తప్పవని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని తెలిపారు. బండి సంజయ్ కొడుకు పరారీలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిఖార్సైన కాంగ్రెస్ లీడర్ అని చెప్పుకొచ్చారు.

మిగతా2లో...

# క్రూడాయిల్ సంక్షోభం కొనసాగితే దేశంలో చమురు ధరల పెంపు తప్పదు: ఆర్బీఐ గవర్నర్



**న్యూఢిల్లీ,మే 13 :** దేశంలో పెట్రో ధరల పెంపుపై ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. మిడిల్ ఈస్ట్ వార్, క్రూడాయిల్ ధరల పెరుగుదల కారణంగా దేశంలో పెట్రో ధరలు క్రమంగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ సంక్షోభం దీర్ఘకాలం కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని, ద్రవ్యోల్బణం, చమురు

మిగతా2లో...

# 15న ఆధారాలతో విచారణకు వస్తా...

- పోలీసులకు బండి భగీరథ్ లేఖ



2లో

# నీట్ పేపర్ లీక్‌లో సిబిఐ దూకుడు

- దేశంలో ఏకకాలంలో సోదాలు
- ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ప్రకటన



2లో

# పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

వరుసగా ఐదోసారి సిఎంగా బాధ్యతలు

ప్రమాణ కార్యక్రమానికి నితిన్ నబీన్ హాజర్

ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని




**పుదుచ్చేరి,మే 13 :** కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు కేబినెట్ మంత్రులుగా

మిగతా2లో...

# విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

తమిళనాడు అసెంబ్లీలో 144 మంది మద్దతు

విశ్వాస పరీక్షను బహిష్కరించిన డిఎంకె

అనాడిఎంకె చీలిక వర్గం టివికెకు అనుకూల ఓటు

ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామన్న సిఎం విజయ్



**చెన్నై,మే 13 :** తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బల పరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. మూజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు,

మిగతా2లో...

# క్రైమ్‌లో తెలంగాణ రైజింగ్

వెల్‌డన్ రాహుల్ గాంధీ అంటూ..కెటిఆర్ ట్వీట్



**హైదరాబాద్,మే 13 :** తెలంగాణలో ఆడబిడ్డలపై నేరాలు పెరగడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అత్యధిక కేసులు కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం.. మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఆరోపించారు. తెలంగాణ మహిళలపై నేరాల రేటులో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలిచిందని, సైబర్ నేరాలు కూడా భారీగానే పెరిగాయని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా కేటీఆర్ మండిపడ్డారు. దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యధిక క్రిమినల్ కేసులు

మిగతా2లో...

# పొదుపు సూత్రాలు తెలంగాణకు... నిధులు మాత్రం ఆంధ్రాకా ..?

- ప్రధాని తీరుపై మండిపడ్డ కవిత
- భగీరథ్ పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలని డిమాండ్




**హైదరాబాద్,మే 13** : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి పొదుపు సూత్రాలు చెప్పారని.. డబ్బులు మాత్రం ఏపీకి ఇచ్చారని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో కవిత మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని.. ప్రధాని సభా వేదికను బండి సంజయ్ పంచుకోకుంటే బాగుండేదని అన్నారు. ప్రధాని పర్యటనలో కేంద్ర మంత్రి పాల్గొనడం వల్ల ప్రజల్లోకి

మిగతా2లో...

# పొదుపు బాటలో సిఎం చంద్రబాబు

- కాన్వాయ్‌లో 50శాతం వాహనాల తగ్గింపు
- డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌తో సమావేశంలో ఆదేశాలు



**అమరావతి,మే 13 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించిన ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పర్యటనల సమయంలో తన కాన్వాయ్‌లో ఉండే వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించి ఇంధన పొదుపు చర్యలు చేపట్టాలని ప్రధాని మోదీ ఇటీవల సూచించిన నేపథ్యంలో

మిగతా2లో...

# బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్-1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్-1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ-1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. చెక్ పోస్టుల వద్ద పశువుల రవాణాకు సంబంధించిన 'ఫిట్ టు ట్రాన్స్‌పోర్టేషన్', 'ఫిట్ టు స్లాటర్' వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పండుగ ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగాలని ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ హెచ్చరించారు. పశువుల రవాణాపై ఎవరికైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, నేరుగా రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. నిబంధనలు మీరి రాద్ధాంతం చేసే వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు రెండువర్గాల వారితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు.

# నీట్ పేర్ లీక్‌లో సిబిఐ దూకుడు

**న్యూఢిల్లీ,మే 13 :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీబీఐ అధికారులు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసులో సీబీఐ తన దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారికంగా ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహిస్తోంది. ఈ లీకేజ్ వెనుక ఉన్న ప్రధాన ముఠాను బయటకు తీసుకు రావడానికి అధికారులు కృషి చేస్తున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం దేశ వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో సీబీఐ ప్రత్యేక బృందాలు రాజస్థాన్, హరియాణా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. సోదాల సమయంలో అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డాక్యుమెంట్లు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ప్రశ్నాపత్రం లీక్, మధ్యవర్తుల వ్యవస్థ, భారీ మొత్తాల్లో డబ్బుల లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ వ్యవహారంలో పరీక్షకు ముందుగానే కొందరు అభ్యర్థులకు ప్రశ్నాపత్రం అందించినట్లు అనుమానిస్తున్నారు. సీబీఐ అధికారులు ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందినవారు కాగా, ఒకరు హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తి. మరొకరు మహారాష్ట్ర లోని నాసిక్ ప్రాంతానికి చెందిన వారు. అరెస్టయిన వ్యక్తులు ప్రశ్నాపత్రం సేకరణ, పంపిణీ, అభ్యర్థులతో సంబంధాలు ఏర్పరచడం వంటి కీలక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచి కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారిస్తున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జమ్వా రామ్‌గడ్ ప్రాంతానికి చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్ సోదరులను సీబీఐ అధికారులు బుధవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ప్రధాన మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు అనుమానిస్తున్నారు. వారి ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో పలు డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, అభ్యర్థుల జాబితాలు లభించినట్లు సమాచారం. వీరి ద్వారా మరికొందరు అనుమానితుల వివరాలు కూడా సీబీఐకి లభించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లో సోదాలు కొనసాగుతుండ గానే మహారాష్ట్రలో కూడా సీబీఐ తన దర్యాప్తును విస్తరించింది. అక్కడ ఇద్దరు మహిళలను అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మహిళలు అభ్యర్థులు, మధ్యవర్తుల మధ్య సంబంధాలు ఏర్పరచడంలో కీలక పాత్ర పోషించినట్లు అనుమానా లు వ్యక్తమవుతున్నాయి. వీరి ఫోన్ కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, సోషల్ మీడియా కమ్యూనికేష న్‌లను అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవహారం అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు భావిస్తున్నారు. బుధవారం దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు సహా పలు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకుంది. దిల్లీలోని 'జాతీయ పరీక్షల సంస్థ' (ఎన్‌టీఏ) ప్రధాన కార్యాలయాన్నీ సందర్శించి.. రద్దయిన పరీక్షకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను సేకరించింది. ఈ పరీక్షా ప్రక్రియలో పాలుపంచుకున్న అధికారులతో సీబీఐ బృందం మాట్లాడినట్లు అధికారులు తెలిపారు. ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో.. ఈ నెల 3న నిర్వహించిన నీట్-యూజీ పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసిన విషయం తెలిసిందే.

# పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణ స్వీకారం చేశారు. పుదుచ్చేరిలో ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్.రంగస్వామి రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు సీనియర్ బీజేపీ నాయకులు, మిత్రపక్షాల నేతలు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మీడియాతో రంగస్వామి మాట్లాడారు. ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై మరింతగా దృష్టి సారిస్తుందని, ప్రజా సంక్షేమం కోసం అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పుదుచ్చేరిని ప్రధాన అభివృద్ధి, పర్యాటక కేంద్రంగా మార్చనున్నట్లు కూడా ఆయన తెలిపారు. పుదుచ్చేరిని సింగపూర్‌లా అభివృద్ధి చేయబోతున్నట్లు సీఎం రంగస్వామి ప్రకటించారు. పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. 'పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్.రం గస్వామికి అభినందనలు. అక్కడ అభివృద్ధి ప్రస్థానాన్ని బలోపేతం చేసిన అనుభవజ్ఞుడైన, సమర్థవంతమైన పరిపాలకుడిగా ఆయన తనదైన ముద్ర వేశారు. కొత్త మంత్రులు పురోగతికి దోహదపడతారని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను' అని మోదీ పోస్టు చేశారు. 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సీట్లు గెలుచుకుంది. ఈ కూటమిలో సీఎం రంగస్వామికి చెందిన ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 4 స్థానాలను కైవసం చేసుకుంది. ఏఐఏడీఎంకే, ఎల్జేకే చెరో స్థానాన్ని దక్కించుకున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలైన డీఎంకే 5 స్థానాలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. ఇక, విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం రెండు స్థానాలతో ఖాతా తెరిచింది.

# పొదుపు బాటలో సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ యంత్రాంగం కూడా దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే ఉద్దేశంతో ఈ ఆదేశాలు ఇచ్చారు. డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌తో జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబు ఈ విషయాన్ని స్పష్టం చేశారు. జిల్లా పర్యటనల్లో ముఖ్యమంత్రి కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను సగానికి తగ్గించాలని అధికారులను ఆదేశించారు. భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుంటూనే అనవసర వాహనాల వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కాన్వాయ్‌కే పరిమితం కాకుండా మంత్రులు, ఇతర వీఐపీలు కూడా సాధ్యమైనంత తక్కువ వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. అన్ని స్థాయిల్లో 50 శాతం వాహనాల తగ్గింపు అమలు అయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ వ్యవస్థలో పొదుపు సంస్కృతి పెంపొందించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో ప్రతి ఒక్కరూ ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఇంధన వినియోగం తగ్గించడం ద్వారా ఆర్థిక భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అవుతుందని సీఎం తెలిపారు. కాన్వాయ్ వాహ నాల తగ్గింపుతో పాటు ప్రభుత్వ ఖర్చుల నియంత్రణ, ఇంధన పొదుపు, పరిపాలనా వ్యయాల తగ్గింపు వంటి అంశాలపై ఇప్పటికే అధికార స్థాయిలో కసరత్తు ప్రారంభమైంది. ఈ అంశాల పై రేపు(గురువారం) జరిగే కేబినెట్ సమావేశంలో విస్తృత చర్చ జరగనుండగా, మరిన్ని కీలక విధాన నిర్ణయాలను సీఎం చంద్రబా బు ప్రకటించే అవకాశం ఉంది. ప్రభుత్వ పరిపాలనలో సరళీక రణ, ఖర్చుల నియంత్రణ, వనరుల సమర్థ వినియోగం దిశగా సీఎం చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం కీలకంగా మారింది. ప్రభుత్వ యంత్రాంగం నుంచి ప్రజలకు కూడా పొదుపు సందేశం వెళ్లేలా ఈ చర్యలు ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు.

# విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

(మొదటి పేజీ తరువాయి)

వీసీకే, ఐయూఎమ్ఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాస పరీక్షను బహిష్కరించింది. పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో, సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ మార్కులో కూడా ఆ మేరకు కోత పడింది. ఈ క్రమంలో బలపరీక్షలో సీఎం విజయ్ సులువుగా నెగ్గారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకునే ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు. తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక టీవీకేకు మద్దతిచ్చిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల తరపున సీనియర్ నేత వేలుమణి మాట్లాడుతూ తాము ఎలాంటి మంత్రి పదవులనూ ఆశించట్లేదని అన్నారు. ప్రలోభాలు చూపించి మద్దతు కూడగట్టాల్సిన అవసరం తమకు లేదని సీఎం విజయ్ ఈ సందర్భంగా బదులిచ్చారు. తమ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన పార్టీలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఉంటుంది. లౌకిక విధానాన్ని అవలంబిస్తూ పాలన సాగిస్తాం. గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. అందరికీ సామాజిక న్యాయాన్ని అందించే బాధ్యత మాది' అని విజయ్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఓఎస్‌డీ నియామకంపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. దాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారిగా రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్‌ను నియమించడంపై పలు పార్టీల నుంచి వ్యతిరేకత ఎదురైంది. అంతకుముందు చర్చ సందర్భంగా శాసనసభలో ఒకింత గందరగోళం నెలకొంది. అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిసామి మాట్లాడుతూ.. విజయ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలకు ఆయన డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. బలపరీక్షకు ముందు తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం కలవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఐక్యంగానే ఉందని.. తమ ఎమ్మెల్యేలంతా విజయ్‌కు వ్యతిరేకంగా ఓటేస్తారని పళనిస్వామి తెలిపారు. 'ఈ రాష్ట్రానికి రియల్ ప్రభుత్వం కావాలి. రీల్ ప్రభుత్వం కాదు. టీవీకే ప్రభుత్వానికి మెజార్టీ లేదు. మా కూటమిలోని పార్టీలు ఇప్పుడు మద్దతివ్వ డం వల్లే విజయ్ గట్టెక్కగలుగుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేల కొనుగోళ్లకు పాల్పడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోంది' అని ఉదయనిధి విమర్శించారు. విజయ్‌ను రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు తిరస్కరించారని అన్నారు. విశ్వాసపరీక్ష సందర్భంగా అన్నాడీఎంకే మద్దతును కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకూ డీఎంకే అమలు చేసిన పథకాలను కొనసా గించాలని కూడా డిమాండ్ చేశారు. అనంతరం బలపరీక్ష ఓటింగ్‌లో తాము పాల్గొనబోమంటూ సభ నుంచి డీఎంకే సభ్యులు వాకౌట్ చేశారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలుపొందింది. ఇందులో విజయ్ రెండుచోట్ల పోటీ చేశారు. డీఎంకే 59, అన్నాడీఎంకే 47 చోట్ల గెలుపొందింది. కాంగ్రెస్ 5, పీఎంకే 4, ఐయూఎంఎల్ 2, సీపీఐ 2, వీసీకే 2, సీపీఎం 2, భాజపా 1, డీఎండీకే 1, ఏఎంఎంకే 1 చోట విజయం సాధించాయి.

# క్రూడాయిల్ సంక్షోభం కొనసాగితే దేశంలో చమురు ధరల పెంపు తప్పదు: ఆర్బీఐ గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)

దిగుమతులపై ప్రభావం తప్పదని అభిప్రాయపడ్డారు. స్విట్జర్లాండ్‌లో జరిగిన స్విస్ నేషనల్ బ్యాంక్ అండ్ ద ఇంటర్నేషనల్ మానెటరీ ఫండ్ సదస్సులో సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా చమురు ధరల పెరుగుదల ప్రభావం నుంచి ప్రభుత్వం ప్రజల్ని నిరంతరం రక్షించలేదన్నారు. నిరంతరం ధరల పెరుగుదల కొనసాగితే, ప్రభుత్వం దేశంలో పెట్రో ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకునేందుకు ఎంతో సమయం పట్టదన్నారు. ఇప్పటికే చమురు ధరల్ని నియంత్రించేందుకు ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాల్ని తగ్గించిందని గుర్తు చేశారు. ఆయిల్ కంపెనీల నష్టాలను ప్రభుత్వం భరిస్తూ వస్తోందని, ధరల్ని అదుపులో ఉంచుతోందని వెల్లడించారు. అయితే, ప్రభుత్వం ఎంతకాలం ఈ పని చేయగలదనేది సందేహమన్నారు. దేశానికి చమురు అందించే హార్ముజ్ జలసంధిని ఇరాన్, అమెరికా మూసేసిన నేపథ్యంలో చమురు రవాణా జరగకుండా, సంక్షోభం తలెత్తింది. మరోవైపు దేశంలో చమురును పొదుపుగా వాడాలని ప్రధాని మోదీ ఇటీవల ప్రజలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉబర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని సీఈవో ఖోస్రోషాహి స్పష్టం చేశారు. పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబర్ సీఈవోకి సూచించారు ముఖ్యమంత్రి. దేశం లోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబర్ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు సీఎం. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచిం చారు. సీఎం సూచనపైన సమగ్ర అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధులు తెలిపారు. వ్యాపార విస్తరణకు అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# 15న ఆధారాలతో విచారణకు వస్తా...

**హైదరాబాద్,మే 13 :** పేట్ బషీరాబాద్ పోలీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఓ లేఖ పంపించారు. బుధవారం మధ్యాహ్నం పోలీసుల ఎదుట హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, వ్యక్తిగత కారణాల నేపథ్యంలో మే 15వ తేదీన విచారణకు హాజరవుతానని తన లేఖలో పేర్కొన్నారు. సిట్ అధికారులకు ఈమెయిల్‌తో పాటు అధికారిక లేఖను కూడా బండి భగీరథ పంపించారు. ఈ కేసులో విచారణకు హాజరయ్యే సమయంలో కీలక ఆధారాలు, సాక్ష్యాల తో వస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే సిట్ అధికారుల దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని భగీరథ తెలిపారు.

ఈ కేసు దర్యాప్తులో అవసరమైన సమాచారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. బండి భగీరథ పంపిన లేఖ ప్రస్తుతం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 15న జరగనున్న విచారణలో ఆయన సమర్పించే ఆధారాలు కీలకంగా మారే అవకాశం ఉంది. అయితే భగీరథ బెయిల్ కేసులో గురువారం 14న హైకోర్టులో విచారణ జరగాల్సి ఉంది.

# క్రైమ్‌లో తెలంగాణ రైజింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఇచ్చిన నివేదికను ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. 'దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి లేనంతగా సీఎం/హోంమంత్రి రేవంత్ రెడ్డిపై అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆయన నాయకత్వంలో ఇప్పుడు తెలంగాణ మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. సైబర్ నేరాల్లో కూడా టాప్‌లో ఉంది.' అని ట్విట్టర్ (ఎక్స్)లో కేటీఆర్ పేర్కొన్నారు. వెల్‌డన్ రాహుల్ గాంధీ.. నిజంగానే తెలంగాణ రైజింగ్ అంటూ కాంగ్రెస్ నాయకత్వాన్ని వ్యంగ్యంగా అభినందించారు.

## పొదుపు సూత్రాలు తెలంగాణకు... నిధులు మాత్రం ఆంధ్రాకా ..?

(మొదటి పేజీ తరువాయి)

తప్పుడు సంకేతం వెళ్లిందన్నారు. బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా తెలంగాణ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేయాలని కవిత అన్నారు. బండి సంజయ్ కుమారుడు తప్పు చేసినట్లు రుజువు అయితే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆడపిల్ల జీవితం నాశనం అయ్యే విధంగా సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని.. సోషల్ మీడియా అకౌంట్స్ బ్లాక్ చేయాలన్నారు. బాధితురాలి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయాల్సిన అత్యుత్సాహం బీఆర్ఎస్ పార్టీకి ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీ మాట్లాడలేదని టీఆర్ఎస్ అధ్యక్షురాలు అన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇవ్వాలన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలన్నారు. ఏపీ సీఎం పోలవరం పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కలిశారని.. పోలవరం ప్రాజెక్ట్‌ను 5 సార్లు సందర్శించారని తెలిపారు. కానీ తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు వెళ్లలేదని విమర్శించారు. ఏపీ నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటోందన్నారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చెక్ డ్యామ్‌లు కట్టి నీటి వనరులను సద్వినియోగం చేస్తామని తెలిపారు. ప్రధాని పర్యటనపై బీఆర్ఎస్ ఒక్క మాట మాట్లాడలేదని విమర్శించారు. ÷ఎలగణనలో ఓబీసీ కాలమ్ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడానికి దేశం మొత్తం తిరుగుతామని చెప్పారు. పోలవరం, బనకచర్లపై రిట్ పిటిషన్ వేయనున్నట్లు కవిత తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం ఇస్తామన్నారు. నీట్ లాంటి జాతీయ పరీక్ష పేపర్ల లీక్ ఘటన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుకోవద్దని హెచ్చరించారు. టీఆర్ఎస్ జెండా పండుగలో తాను పాల్గొంటానని తెలిపారు. తెలంగాణ రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి తెలంగాణ రక్షణ సేన పుట్టిందని కవిత పేర్కొన్నారు.

# బండి భగీరథ్ అరెస్ట్ తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

బండి సంజయ్ కుమారుడి కేసులో ఎలాంటి జాప్యం లేదని వెల్లడించారు. పోక్సో చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బండి భగీరథ్‌ను తప్పించే అవసరం తమకు లేదన్నారు. భగీరథ్ విదేశాలకు వెళ్లారని అనుకోవడం లేదని అన్నారు. మోదీని ప్రధాన మంత్రిగా మాత్రమే చూస్తామని పీసీసీ చీఫ్ అన్నారు. ప్రధాని మోదీ ఏదో ఇస్తారని అనుకుంటే ఏమీ ఇవ్వలేదని విమర్శించారు. బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ కంటే బీజేపీలో ఎక్కువ గ్రూపు తగాదాలు ఉన్నాయన్నారు. బండి భగీరథ్ కేసులో బాధితురాలికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వెనుకంజ వేయదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో విజయలక్ష్మికి మహిళా కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. ఎవరికి వారు తెలంగాణ జాతిపిత అనుకుంటే ఎలా.. జాతిపిత అనే బిరుదు ప్రజలు ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ఉద్యమంలో మొదటి నుంచి ఉన్నారని.. కవిత, కేటీఆర్ తర్వాత వచ్చారని తెలిపారు. తెలంగాణలోనూ అక్రమాలు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఎవరి ఓటును వాళ్లు కాపాడుకోవాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమై వ్యక్తిగత జీవితానికి అలవాటు పడ్డారన్నారు. రాష్ట్రంలో గతం కంటే ఈసారి ఎక్కువగా పంట దిగుబడి వచ్చిందని మహేశ్ అన్నారు. ధాన్యం కొనుగోలు జరుగుతోందని.. ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీర్చుతూనే అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగాల్‌లో బీజేపీ ప్రజాస్వామ్యబద్ధంగా గెలవలేదని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

## శాకాహారం మాత్రమే తింటే క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చా.. అధ్యయనంలో ఏం తేలింది..?



శాకాహార ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందనే విషయం ఇప్పటికే అనేక అధ్యయనాలు సూచించాయి. తాజాగా నిర్వహించిన ఒక విస్తృత స్థాయి పరిశోధనలో శాకాహార ఆహారం కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. యూకే, అమెరికా, భారత్, తైవాన్ దేశాలకు చెందిన దాదాపు 18 లక్షల మంది డేటాను విశ్లేషించిన ఈ అధ్యయనం, మాంసాహారం, క్యాన్సర్ మధ్య సంబంధంపై ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద పరిశోధనల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ అధ్యయనంలో సాధారణ మాంసాహారులు, కోడి మాంసం మాత్రమే తినేవారు, చేపలు తినేవారు, శాకాహారులు, పూర్తిగా వేగన్ ఆహారం తీసుకునేవారిని ఐదు వర్గాలుగా విభజించి పరిశీలించారు. ఫలితాల్లో శాకాహారులు ప్యాంక్రియాటిక్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, కిడ్నీ క్యాన్సర్, మల్టిపుల్ మైలోమా వంటి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తక్కువగా ఎదుర్కొన్నట్లు గుర్తించారు. అయితే ఒక రకమైన ఈసోఫేజియల్ క్యాన్సర్ ప్రమాదం మాత్రం శాకాహారుల్లో ఎక్కువగా కనిపించిందని అధ్యయనం వెల్లడించింది. శాకాహారాల్లో క్యాన్సర్ ముప్పు తక్కువే..బ్రిటిష్ జర్నల్ ఆఫ్ క్యాన్సర్ లో ప్రచురితమైన ఈ పరిశోధనను ఆక్స్‌ఫర్డ్ పాపులేషన్ హెల్త్ కు చెందిన క్యాన్సర్ ఎపిడెమియాలజీ యూనిట్ నిర్వహించింది. ప్రపంచ క్యాన్సర్ పరిశోధన నిధి సహకారంతో సాగిన ఈ అధ్యయనంలో పాల్గొన్న వారిని సగటున 16 సంవత్సరాల పాటు పరిశీలించారు. శరీర బరువు (BMI) వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని ఆహారం ప్రభావాన్ని ప్రత్యేకంగా విశ్లేషించారు. అధ్యయనం ప్రకారం, శాకాహారుల్లో కొన్ని క్యాన్సర్ల ప్రమాదం 31 శాతం వరకు తగ్గినట్లు గుర్తించారు. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ప్రమాదం 21 శాతం, బ్రెస్ట్ క్యాన్సర్ 9 శాతం, ప్రోస్టేట్ క్యాన్సర్ 12 శాతం, కిడ్నీ క్యాన్సర్ 28 శాతం, మల్టిపుల్ మైలోమా 31 శాతం వరకు తగ్గినట్లు వెల్లడించారు. చేపలు తినేవారిలో, కోడి మాంసం మాత్రమే తీసుకునేవారిలో కూడా కొంతమేర ప్రయోజనాలు కనిపించాయి. ముఖ్యంగా కొలొరెక్టల్, ప్రోస్టేట్ క్యాన్సర్ల ప్రమాదం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. శాకాహారులకు ఇదే ప్రమాదం..నిపుణుల అభిప్రాయం ప్రకారం పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు, పప్పుధాన్యాలు అధికంగా ఉండే శాకాహార ఆహారం శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ (వాపు)ను తగ్గించడంలో సహాయపడుతుంది. వీటిలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్స్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు. ముఖ్యంగా ఎర్ర మాంసం, ప్రాసెస్డ్ మాంసం తగ్గించడం వల్ల ట్యూమర్ల పెరుగుదలకు కారణమయ్యే కొన్ని రసాయనాల ప్రభావం తగ్గుతుందని పరిశోధకులు భావిస్తున్నారు. అయితే శాకాహారం తీసుకునేవారిలో ఒక రకమైన ఈసోఫేజియల్ క్యాన్సర్ ప్రమాదం పెరగడం ఆందోళన కలిగించే అంశంగా అధ్యయనం పేర్కొంది. విటమిన్ బి12 వంటి కొన్ని పోషకాల లోపం దీనికి కారణం కావచ్చని శాస్త్రవేత్తలు అనుమానిస్తున్నారు. పూర్తిగా వేగన్ ఆహారం తీసుకునేవారిలో కాల్షియం తక్కువగా ఉండటం వల్ల కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదం పెరిగే అవకాశం ఉందని కూడా సూచించారు. సమతుల్య ఆహారం ముఖ్యం.. భారత్‌లో 20 నుంచి 40 శాతం మంది వరకు శాకాహారం తీసుకునే నేపథ్యంలో ఈ అధ్యయనం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. పట్టణీకరణతోపాటు బ్రెస్ట్, ప్రోస్టేట్, కొలొరెక్టల్ క్యాన్సర్ల కేసులు పెరుగుతున్న సమయంలో, సంప్రదాయ భారతీయ శాకాహార ఆహారం క్యాన్సర్ నివారణలో సహాయపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే కేవలం కార్బొహైడ్రేట్లు, వేయించిన పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల ఊబకాయం, మధుమేహం వంటి సమస్యలు పెరిగి క్యాన్సర్ ప్రమాదం అధికమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అందువల్ల సమతుల్య ఆహారం తీసుకోవడం, ఫైబర్ అధికంగా ఉన్న కూరగాయలు ఎక్కువగా తినడం, అవసరమైతే విటమిన్ బి12 స్థాయిలను పరీక్షించుకోవడం అవసరమని సూచిస్తున్నారు.

## ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌ను అడ్డుకునే శక్తి వేపకు ఉంది.. సైంటిస్టుల పరిశోధనలో వెల్లడి..



చాలా మందిని అనారోగ్యానికి గురి చేసే వివిధ రకాల క్యాన్సర్ లలో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ఒకటి. ఈ క్యాన్సర్ బారిన పడే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని చెప్పవచ్చు. ప్రమాదకరమైన క్యాన్సర్‌లలో ఇది ఒకటి. అయితే ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌కు సహజమైన పరిష్కారం చుట్టూ ప్రకృతిలో పెరిగే ఒక చెట్టులో దాగి ఉందని పరిశోధకులు చెబుతున్నారు. తాజా అధ్యయనం ప్రకారం భారతీయ సంప్రదాయ వైద్యంలో కీలకమైన వేప (Azadirachta indica) చెట్టులో ఉండే గెడునిన్ (Gedunin) అనే సమ్మేళనం ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌పై ప్రభావవంతంగా పనిచేసే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ పరిశోధనలో గెడునిన్ క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకునే విధంగా పనిచేస్తుందని చెబుతున్నారు. వేపను భారత్‌లో శతాబ్దాలుగా చర్మ సమస్యలు, ఇన్‌ఫెక్షన్లు వంటి అనేక ఆరోగ్య సమస్యలకు ఉపయోగిస్తున్నారు. ఆధునిక శాస్త్రం ఇప్పుడు ఈ సంప్రదాయ జ్ఞానాన్ని మరింతగా అధ్యయనం చేస్తోంది. ముఖ్యంగా సోనిక్ హెజ్‌హాగ్ (శ్రావ్రష్ట) సిగ్నలింగ్ మార్గం క్యాన్సర్ పెరుగుదలలో కీలక పాత్ర పోషించే వ్యవస్థపై గెడునిన్ ఎలా ప్రభావం చూపుతుందో పరిశోధకులు విశ్లేషించారు. క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకునే సమ్మేళనం..ఈ పరిశోధన ప్రకారం గెడునిన్ క్యాన్సర్ కణాల పెరుగుదల మార్గాలను లక్ష్యంగా చేసుకుని వాటిని అడ్డుకుంటుంది. అలాగే ట్యూమర్ ఇతర భాగాలకు వ్యాపించే ప్రక్రియను తగ్గించే సామర్థ్యం కలిగి ఉండొచ్చని సూచిస్తున్నారు. మరింతగా ఇది అపోప్టోసిస్ అనే సహజ కణ మరణ ప్రక్రియను ప్రోత్సహించి, హానికర కణాలను నాశనం చేయడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా, సంప్రదాయ కీమోథెరపీతో పోలిస్తే తక్కువ దుష్ప్రభావాలు ఉండే అవకాశముందని పరిశోధకులు భావిస్తున్నారు. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్స చాలా క్లిష్టమైనది. ఇది వేగంగా వ్యాపించడంతో పాటు ప్రారంభ దశలో గుర్తించడం కష్టంగా ఉంటుంది. అందువల్ల కొత్త చికిత్సా మార్గాల కోసం ప్రపంచవ్యాప్తంగా శోధనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వేపలోని సహజ సమ్మేళనాలు భవిష్యత్తులో క్యాన్సర్ చికిత్సలో కీలక పాత్ర పోషించే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇవి ఇంకా ప్రయోగశాల, ప్రీ–క్లినికల్ దశలోనే ఉన్నాయని గుర్తుంచుకోవాలి. ఔషధ విలువలకు మారుపేరు వేప..క్యాన్సర్‌పై ప్రభావం మాత్రమే కాకుండా, వేపకు అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఇది శక్తివంతమైన యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో సహాయపడు తుంది. చర్మ సమస్యలు, ముఖ్యంగా మొటిమలు, ఎగ్జిమా వంటి సమస్యలలో ఉపశమనాన్ని ఇస్తుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడే అవకాశముందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా ఉపయోగకరంగా ఉంటుంది. అయితే వేపను వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించడం సరైనది కాదు. ముఖ్యంగా క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల కోసం స్వయం గా మందులు వాడడం ప్రమాదకరం. వేప ఉత్పత్తులను ఉపయోగించే ముందు వైద్యులను సంప్రదించడం అవసరం. అధిక మోతాదులో తీసుకుంటే దుష్ప్రభావాలు కలగవచ్చని నిపుణు లు హెచ్చరిస్తున్నారు. వేపపై జరుగుతున్న ఈ పరిశోధన ప్రకృతి అందించే ఔషధ విలువలను మరోసారి గుర్తుచేస్తోంది. సంప్రదాయ జ్ఞానం, ఆధునిక శాస్త్రం కలిసినప్పుడు కొత్త చికిత్సా మార్గాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని ఈ అధ్యయనం సూచిస్తోంది. అయితే దీనిపై పూర్తి స్థాయి నిర్ధారణకు ఇంకా మరిన్ని క్లినికల్ పరీక్షలు అవసరమని పరిశోధకులు చెబుతున్నారు.

# కేంద్ర మంత్రి గద్దె దిగాల్సిందే.. బండి భగీరథ్‌ను జైలుకు పంపాల్సిందే

**-- కేంద్ర మంత్రి కుమారుడైతే రూల్స్ వర్తించవా?**
**వెంటనే అరెస్ట్ చేయకుంటే ఆందోళనలు తప్పవు**
**-- డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య**

**బాలానగర్ మే14 ( పీపుల్స్ న్యూస్)** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో చట్టం తన పని తాను చేయకుండా అధికార అహంకారం అడ్డుపడుతోందని డివైఎఫ్ఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఈ కేసులో బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన యంత్రాంగం, నిందితుడిని అరెస్ట్ చేయకుండా కాలయాపన చేయడం వెనుక ఉన్న రాజకీయ ఒత్తిళ్లపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, బాధితులకు న్యాయం జరగడం కంటే నిందితుడిని కాపాడే ప్రయత్నాలే ముమ్మరంగా సాగుతున్నాయని, చుట్టూ ఉన్న అధికార బలంతో కేసును ప్రభావితం చేసేలా బెదిరింపులు, సెటిల్మెంట్ ప్రయత్నాలు



జరుగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఒకప్పుడు రాజకీయాల్లో నైతికతకు అత్యున్నత ప్రాధాన్యత ఉండేదని, చిన్న ఆరోపణ వచ్చినా పదవులకు రాజీనామా చేసి నిప్పులాంటి నిజాయితీని నిరూపించుకున్న నాయకులు ఉండేవారని, కానీ నేడు కేంద్ర మంత్రి హోదాలో ఉంటూ తన కుమారుడిపై వచ్చిన పోక్సో వంటి అత్యంత తీవ్రమైన ఆరోపణల విషయంలో బండి సంజయ్ మౌనం వహించడం, పదవిని అడ్డం పెట్టుకుని విచారణను నీరుగార్చే అవకాశం ఉండటం ప్రజాస్వామ్య పతనావస్థకు నిదర్శనమని చైతన్య ధ్వజమెత్తారు. ఆడబిడ్డల భద్రత గురించి దేశానికి నీతులు చెప్పే బీజేపీ నాయకత్వం, తమ సొంత నాయకుల ఇంట్లో జరుగుతున్న అకృత్యాలపై నోరు మెదపకపోవడం సిగ్గుచేటని, చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరన్న నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలంటే బండి సంజయ్ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే నిందితుడిని కటకటాల్లోకి నెట్టి, బాధిత కుటుంబానికి గట్టి భద్రత కల్పించి, స్వతంత్ర దర్యాప్తు ద్వారా బాధితులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# ప్రతి దరఖాస్తు జవాబుదారీతనంతో మూడు నెలల్లో పరిష్కారానికి చర్యలు...

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభం**
**పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఎలాంటి లీకులు లేకుండా 70 వేల ఉద్యోగాలు భర్తీ**







**ఖమ్మం /మే13/(పీపుల్స్ న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని, ప్రతి దరఖాస్తు జవాబుదారీ తనంతో మూడు నెలల్లోగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కూసుమంచి మండలం జీళ్లచెరువులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే అధికారులను ప్రజల వద్దకు పంపించి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని చెప్పారు. ఇప్పటివరకు 10 క్లస్టర్ల కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తుపై అధికారులకు పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని, మరికొన్ని సమస్యలకు కొంత సమయం పట్టవచ్చని తెలిపారు. అయితే ప్రతి అర్హత గల దరఖాస్తును నిబంధనల ప్రకారం మూడు నెలల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటా మని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులను ఆదుకునేందుకు 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసాను ఎకరాకు 12 వేల వరకు పెంచామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ, సన్న వడ్లకు ఎంఎస్‌పీతో పాటు క్వింటాల్‌కు 500 బోనస్ కూడా అందిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభమవుతుందని, అనంతరం మూడవ, నాల్గవ విడతల ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని, గత ప్రభుత్వం ఇళ్లు నిర్మించకపోవడమే దీనికి కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుండటంతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు ధరణి సమస్యలన్నింటినీ భూ భారతి ద్వారా పరిష్కరిస్తామని, సాదా బైనామా దరఖాస్తులను కూడా ప్రభుత్వం అర్హత ప్రకారం పరిష్కరిస్తుందని మంత్రి తెలిపారు. రాబోయే నెల రోజులలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు. నిరుద్యోగ యువతకు 70 వేల ఉద్యోగాలు కల్పించామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి, ఎలాంటి లీకులు లేకుండా ప్రతిభావంతులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రతి దరఖాస్తు సమస్యల పరిష్కారానికి నిరంతర ఫాలోఅప్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు కూడా సహకరించి తమ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమా లపై ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై తమ కుటుంబానికి సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు తెలిపారు మహిళా సంఘాలకు వడ్డీ రహిత రుణాలు అందడంతో ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతోందని మహిళలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న చిన్న అలవాట్లను పాటిస్తే.. మోకాళ్ల నొప్పులు రాకుండా చూసుకోవచ్చు..

మోకాళ్ల నొప్పి ప్రస్తుతం యుక్త వయస్సు వారి నుంచి పెద్దల వరకు అందరినీ వేధిస్తున్న సాధారణ ఆరోగ్య సమస్యగా మారింది. నడక, మెట్లు ఎక్కడం, వ్యాయామం చేయడం, కూర్చుని లేవడం వంటి ప్రతి రోజువారీ కదలికలో మోకాళ్ల పాత్ర ఎంతో కీలకం. అందువల్ల ఇవి శరీరంలో ఎక్కువగా ఉపయోగించబడే భాగాలుగా ఉండటంతోపాటు గాయాలకు కూడా సులభంగా గురవుతాయి. జీవనశైలిలో మార్పులు, గంటల తరబడి కూర్చునే అలవాటు, అధిక బరువు, క్రీడల వల్ల గాయాలు వంటి కారణాలతో ప్రస్తుతం మోకాళ్ల సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. అయితే కొన్ని చిన్నచిన్న అలవాట్లను పాటించడం ద్వారా భవిష్యత్తులో మోకాళ్ల సమస్యలను గణనీయంగా తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గాలి..ముందుగా శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవాలి. అధిక బరువు మోకాళ్లపై తీవ్రమైన ఒత్తిడిని కలిగిస్తుంది. ప్రతి అదనపు కిలో బరువు నడిచేటప్పుడు, మెట్లు ఎక్కేటప్పుడు మోకాళ్లపై రెండింతలు నుంచి మూడింతల వరకు ఒత్తిడిని పెంచుతుంది. దీని వల్ల మోకాళ్లలోని కార్టిలేజ్ త్వరగా దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. కాబట్టి సరైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామంతో ఆరోగ్యకరమైన బరువును అనుసరించడం అవసరం. అలాగే మోకాళ్ల చుట్టూ ఉన్న కండరాలను బలపరుచుకోవాలి. మోకాళ్ల స్థిరత్వాన్ని కాపాడడంలో కండరాల పాత్ర చాలా ముఖ్యమైనది. స్క్వాట్స్, లెగ్ రైజెస్, సైక్లింగ్, తక్కువ ఒత్తిడితో చేసే వ్యాయామాలు కండరాలను బలపరచి మోకాళ్లకు మద్దతు ఇస్తాయి. ఇలా కండరాలు బలంగా ఉంటే రోజువారీ పనులు లేదా క్రీడల సమయంలో గాయాల ప్రమాదం తగ్గుతుంది. సరైన పాదరక్షలు, భంగిమ అవసరం..అదే విధంగా సరైన చెప్పులు ధరించడం కూడా అవసరం. పాదరక్షలు మోకాళ్ల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతాయి. మెత్తని కుషన్ ఉన్న చెప్పులు మోకాళ్లపై పడే ఒత్తిడిని తగ్గిస్తాయి. సరైన ఫిట్ లేని లేదా పాడైపోయిన చెప్పులు మోకాళ్ల నొప్పి, వాపు వంటి సమస్యలకు దారితీస్తాయి. కాబట్టి నాణ్యమైన పాదరక్షలు ఉపయోగించడం మంచిది. అలాగే సరైన భంగిమను పాటించాలి. తప్పుడు విధంగా కూర్చోవడం, నిలబడటం లేదా బరువులు ఎత్తడం మోకాళ్లపై అదనపు ఒత్తిడిని పెంచుతాయి. ఎక్కువసేపు వంగి కూర్చోవడం లేదా సరైన పొజిషన్‌లో లేకపోవడం వెన్నెముక, నడుము, మోకాళ్ల సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది. కాబట్టి నిటారుగా కూర్చోవడం, సరైన విధంగా వంగడం వంటి అలవాట్లు మోకాళ్ల ఆరోగ్యాన్ని కాపాడుతాయి. వీటితో పాటు పోషకాహారం కూడా తీసుకోవాలి. మోకాళ్ల ఆరోగ్యం మనం తీసుకునే ఆహారంపై కూడా ఆధారపడి ఉంటుంది. ఆహారం కూడా ముఖ్యమే.. కాల్షియం, విటమిన్ డి అధికంగా ఉండే ఆహారం ఎముకలను బలపరుస్తుంది. అలాగే చేపలు, అవకాడో, గుడ్లు, పాలు, ఆకుకూరలు వంటి ఒమేగా–3 ఫ్యాటీ ఆమ్లాలు ఉన్న ఆహారం



కండరాలను బలపరచడంలో సహాయపడుతుంది. ఇవి శరీరంలో వాపును తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయి. అంతేకాకుండా చిన్న గాయాలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. చిన్నపాటి మోకాళ్ల నొప్పి, వాపు లేదా గట్టిపడటం వంటి లక్షణాలను చాలామంది తాత్కాలిక సమస్యగా భావించి పట్టించుకోరు. కానీ ఇవే భవిష్యత్తులో దీర్ఘకాలిక సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉంటుంది. ప్రారంభ దశలోనే సరైన వైద్య సలహా, చికిత్స తీసుకుంటే పెద్ద సమస్యలను నివారించవచ్చు. మోకాళ్ల నొప్పి ఏ వయసువారికైనా రావచ్చు. అయితే బరువును నియంత్రించడం, క్రమం తప్పని వ్యాయామం చేయడం,సరైన చెప్పులు ధరించడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటి చిన్నచిన్న అలవాట్లు దీర్ఘకాలంలో మోకాళ్ల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పరారీలో ఉన్నాడు గోడపై దర్శనమిచ్చిన పోస్టర్లు

హైదరాబాద్ : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పరారీలో ఉన్నాడంటూ ఉదయం వెలసిన పోస్టర్లు హైదరాబాద్‌లో చర్చనీయాంశంగా మారాయి. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో ఉదయం ఈ తరహా పోస్టర్లు వెలిశాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు వ్యతిరేకంగా ఉన్న ఈ పోస్టర్లను గుర్తు తెలియని వ్యక్తులు అంటించడం కలకలం రేపింది.రాజకీయ వర్గాల్లో ఆసక్తి : శేరిలింగంపల్లిలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలైన గచ్చిబౌలి ఫ్లై ఓవర్, నలగండ్ల ఫ్లై ఓవర్‌తో పాటు మున్సిపల్ జోనల్ కార్యాలయ పరిసరాల్లో ఈ పోస్టర్లు దర్శనమిచ్చాయి. ఓ మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో బండి భగీరథ్ పరారీలో ఉన్నాడంటూ ఆ పోస్టర్లలో పెద్ద పెద్ద అక్షరాలతో రాశారు.




పబ్లిక్ ప్రదేశాల్లో, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఈ స్థాయిలో పోస్టర్లు ఉండటంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అయితే, ఈ పోస్టర్లను ఎవరు అంటించారు దీని వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు వీటిని తొలగించే ప్రక్రియను చేపట్టారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.విచారణకు భగీరథ్ గైర్హాజరు : పోలీసుల విచారణకు బండి భగీరథ్ హాజరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు, జ రుకాలేదు. పోక్సో కేసు విచారణ కోసం బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని ఆయనకు పోలీసులు మంగళవారం నోటీసులు ఇచ్చారు. భగీరథ్ తన మైనర్ కుమార్తెను వేధిసున్నాడంటూ 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్లో ఈ నెల 8న(శుక్రవారం రాత్రి) పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.ఈ అంశంలో తెలంగాణలో రాజకీయంగా వివాదాలు కొనసాగుతున్నాయి. బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలంటూ కొన్ని మహిళా సంఘాలు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేశారు. కొంత మంది మెట్రోలో పోస్టర్స్‌ను చూపుతూ అతన్ని రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు.

# అల్లు అర్జున్‌నే వదల్లేదు బండి భగీరథ్‌ను ఎందుకు వదిలేస్తాం



హైదరాబాద్, మే 13: తప్పు చేస్తే తన కుమారుడిని శిక్షించాలంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తాను అభినందిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. తన చిత్తశుద్ధిని నిరూపించుకునే అవకాశం బండి సంజయ్‌కు వచ్చిందన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో సామ రామ్మోహన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. కుమారుడు బండి భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాలని బండి సంజయ్‌ను డిమాండ్ చేశారు.టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌నే వదలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం బండి సంజయ్ కుమారుడిని ఎందుకు వదిలేస్తుందని ప్రతిపక్షాలను సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ విషయంలో బీజేపీ నేతలకు, బీఆర్ఎస్ నాయకులు సహకరిస్తున్నారని విమర్శించారు. తనకున్న అధికారంతో ఈ కేసును బండి సంజయ్ తారుమారు చేసే అవకాశముందని సందేహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేసి.. ఈ కేసు విచారణకు సహకరించాలని సామ డిమాండ్ చేశారు. బండి సంజయ్‌కి సొంత పార్టీలోనే వ్యతిరేక వర్గం ఎక్కువైందన్నారు. తప్పు చేసిన వారిని వదిలే సమస్యనే లేదన్నారు. తప్పు చేయనప్పుడు విచారణ ఎదుర్కొనేందుకు భయం ఎందుకు? అంటూ బండి సంజయ్‌ను సామ రామ్మోహన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

# నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటన అత్యంత దురదృష్టకరం

దేవరకొండ, మే 13 : దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించే నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటన అత్యంత దురదృష్టకరం అని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నాపత్రం లీకై ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సిన దుస్థితి రావడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. పగలూ రాత్రి కష్టపడి చదివిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని ఆయన దుయ్యబట్టారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం చేతకాని ఎన్డీఏ ప్రభుత్వ వైఫల్యం వల్లే మరోసారి పేపర్ లీకైందన్నారు. 2024 లోనూ నీట్ ప్రశ్నాపత్రం లీకైన ఉదంతం నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఈ ఘటన పునరావృతమైంది అని ఆయన గుర్తు చేశారు.జాతీయ అర్హత పరీక్ష నిర్వహణలో వరుసగా వెలుగుచూస్తున్న ఈ అసమర్థత విద్యార్థుల పట్ల శాపంగా మారిందన్నారు. దేశ



వ్యాప్తంగా ఈ ఏడాది నీట్ పరీక్ష రాసిన దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కేంద్ర సర్కారు తీవ్ర మానసిక క్షోభకు గురిచేసిందన్నారు. ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారాన్ని అత్యంత సీరియస్ గా తీసుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. అలాగే సాధ్యమైనంత త్వరగా మళ్లీ నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలన్నారు. నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పాలన్నారు

# ఐటీ కట్టకున్నా మద్యం దుకాణాలు ఎలా నిర్వహిస్తున్నారు - బినామీలపై ఆదాయపన్నుశాఖ నజర్

హైదరాబాద్ : రాష్ట్రంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న లైసెన్సుదారుల ఆర్థిక స్థితిగతులపై ఆదాయపు పన్నుశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. పన్ను చెల్లింపునకు నోచుకోని వారు కోట్లు వెచ్చించి మద్యం దుకాణాల లైసెన్సులు పొందడంపై ఆరా తీస్తోంది. ఐటీ అధికారుల పరిశీలనలో మద్యం వ్యాపారం పేరుతో బినామీల బాగోతం ఇటీవల వెలుగులోకి వచ్చింది. దీంతో రాష్ట్రంలోని 2,620 మంది లైసెన్స్ దారుల ఆర్థిక పరిస్థితిపై నజర్‌పెట్టింది.రాష్ట్రంలో 2025-2027కి సంబంధించి 2వేల 620 మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. ఇందులో గౌడ సామాజిక వర్గానికి 393, ఎస్సీలకు 262, ఎస్టీలకు 95 చొప్పున రిజర్వేషన్ కింద 786 దుకాణాలు కేటాయించారు. మరో 1,834 దుకాణాలు జనరల్ కేటగిరీకి కేటాయించారు. ఈ లైసెన్సుల వెనుక వేల కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయి. 2025-2027కి 2వేల 620 మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానించగా 95 వేల 600 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దుకాణానికి 3 లక్షల నాన్-రిఫండబుల్ రుసుము కింద ప్రభుత్వానికి ఏకంగా 2వేల 869 కోట్ల మేర ఆదాయం సమకూరింది. అదే విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా మొత్తం ఎక్సైజ్ ఆదాయం రికార్డు స్థాయిలో 40వేల209 కోట్లు వచ్చినట్లు అబ్కారీ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ఈ నెల 6న ఐటీశాఖ తాత్కాలికంగా జప్తు : రాష్ట్రంలోని 2వేల 620 మద్యం దుకాణాలను జనాభా ఆధారంగా ఆరు స్లాబుల కింద కేటాయించారు. రూ.50 లక్షల నుంచి రూ.కోటి 10 లక్షల వరకు లైసెన్స్ దారులు వ్యయం చేయాల్సి ఉంటుంది. అయితే లైసెన్సు సామర్థ్యం నిజంగా ఉందా? అనే ప్రశ్న ఆదాయపు పన్ను శాఖ అధికారుల్లో అనుమానాలకు తావిస్తోంది. హైదరాబాద్ చందానగర్ గంగారంలోని భవానీ వైన్స్ పేరిట నడుస్తున్న మద్యం దుకాణాన్ని, దానికి అనుబంధంగా ఉన్న బ్యాంకు ఖాతాను ఈ నెల 6న ఐటీశాఖ తాత్కాలికంగా జప్తు చేసింది.బినామీలపై ఐటీ నజర్ : ఈ దుకాణంలో నెలకు 4 కోట్ల టర్నోవర్ జరిగినట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణ రిటైల్ మద్యం విధానం ప్రకారం షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలకు ప్రత్యేకంగా కేటాయించిన లైసెన్సు కింద చింతకింది సురేష్ అనే వ్యక్తి దుకాణానికి లైసెన్సు పొందారు. లైసెన్సు ఆయన పేరు మీద ఉన్నప్పటికీ పెట్టుబడి వేరొకరిది. నిర్వహణ మరొకరిది. కింద స్పష్టమైన నేరమని అధికారులు భావిస్తున్నారు. వివరాలను పరిశీలిస్తున్న అధికారులు : హైదరాబాద్‌లో బినామీ కేసు వెలుగులోకి రావడంతో రాష్ట్రంలోని అన్ని లైసెన్సుదారులపై ఆదాయపు పన్ను శాఖ దృష్టి కేంద్రీకరించింది. ప్రస్తుతం 2,620 మంది లైసెన్సుదారుల బ్యాంకు లావాదేవీలు, ఆస్తి వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కోటా కింద లైసెన్సు పొందిన వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. లైసెన్సు పొందిన వారి ఆర్థిక వనరులు, వారి ఆదాయపు పన్ను ఫైలింగ్‌ను తనిఖీ చేస్తున్నారు. సంక్షేమ పథకాల ద్వారా లైసెన్సు పొందిన వ్యక్తికి మెట్రో స్లాబ్ కింద రూ.కోటీ 10 లక్షల వార్షిక లైసెన్సు ఫీజు చెల్లించే స్తోమత ఉందా అనేది పరిశీలనలో కీలకాంశంగా మారింది.



# బండి భగీరథ్ పోక్సో కేసు.. జూబ్లీహిల్స్ మైనర్ రేప్‌ను గుర్తు చేసిన అసదుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్ :తెలంగాణలో తీవ్ర దుమారం రేపుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసుకు సంబంధించి.. ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు.. ఈ వ్యవహారంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారని.. అయితే గతంలో వారి ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగిన ఘటనలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని అస దుద్దీన్ ఓవైసీ ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ మైనర్ బాలికపై అత్యాచార ఘటన.. దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిందని.. అప్పుడు ఏం చేశారని నిలదీశారు.2022లో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన జూబ్లీహిల్స్ మైనర్ బాలిక అఘాయిత్యం కేసును ప్రస్తావించిన అసదుద్దీన్ ఓవైసీ.. ఈ కేసులో ఒక ప్రభుత్వ బోర్డు ఛైర్మన్ కుమారుడు నిందితుడిగా ఉన్నాడని తీవ్ర ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశారు. అయితే జూబ్లీహిల్స్ మైనర్ బాలిక రేప్ కేసులో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని హితవు పలికారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జరిగిన కేసుపై అప్పుడు మౌనంగా ఉండి.. ఇప్పుడు జరిగిన ఘటనలపై మాత్రం.. అరిచి గోల చేయడం బీఆర్ఎస్ నేతలు అనుసరిస్తున్న ద్వంద్వ నీతికి నిదర్శనం అంటూ అసదుద్దీన్ ఓవైసీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ క్రమంలోనే బండి సంజయ్ కుమారుడి కేసును ప్రస్తావించారు. బండి భగీరథ్‌కు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న వారు.. ఆరోజున ఏం - ఉన్నట్లు బీఆర్ఎస్ నేతలు నటిస్తున్నారని.. కానీ గతంలో ఒక ఆలయం సమీపంలో జరిగిన ఘటన విషయంలో ఎలా వ్యవహరించారు, ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు అనేది ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీ.. వ్యవస్థలను ఎలా ఉపయోగించుకుందో మర్చిపోయి ఆ పార్టీ నేతలు ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో జరిగిన నిజాలను కప్పిపుచ్చి.. రాజకీయ ప్రయోజనం ఉండదని తేల్చి చెప్పారు. ఇది బీఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ అవుతుందని హెచ్చరించారు.ఇక బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా ఇతర నేతల తీరుపై తీవ్రంగా మండిపడిన అసదుద్దీన్ ఒవైసీ.. బీఆర్ఎస్ పార్టీ పగ్గాలను మళ్లీ కేసీఆర్ తన హితవు పలికారు. ఎందుకంటే కేసీఆర్ తర్వాత పార్టీ బాధ్యతలు చేపట్టిన వారికి జ్ఞాపకశక్తి చాలా తక్కువగా ఉన్నట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన ఘటనలు మర్చిపోయి.. ఇప్పుడు నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ విమర్శించారు.





# ప్రశాంతంగా పాలీసెట్ పరీక్ష.. 92.08 శాతం మంది హాజరు



నారాయణపేట : రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా పాలీసెట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. శ్రీనివాసులు తెలిపారు. నారాయణపేటలో 3 కేంద్రాలు, కొస్గిలో 2 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1,330 విద్యార్థులకు గాను 1,225 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని వివరించారు. 105 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం హాజరు శాతం 92.08గా నమోదైందన్నారు.పరీక్షా కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించామని వివరి ంచారు. జిల్లా అధికారులు, కేంద్రాధిపతులు, ఇన్విజిలేటర్లు, పోలీసు సిబ్బంది సమన్వయంతో పరీక్షను ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా నిర్వహించినట్లు శ్రీనివాసులు వెల్లడించారు.


# పోలీసుల విచారణకు హాజరుకాని బండి భగీరథ్



హైదరాబాద్, మే 13: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్.. పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్.. పోలీసుల విచారణకు హాజరుకాలేదు.ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. దీఘీ 74,75 తో పాటు సెక్షన్ 5 (ఒ) రెడ్ విత్ 6 కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (ఒ)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు. (గురువారం) ఈ పిటిషన్‌పై హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ చేయనుంది.

# మధ్యవర్తినంటే కుదరదు - సేవాలోపం జరిగినందుకు రీఫండ్ చెల్లించండి

హైదరాబాద్ : ట్రావెల్ సంస్థలు మధ్యవర్తులమని చెప్పి తప్పించుకోవడం కుదరదని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంలో పూర్తి బాధ్యత వారిపై ఉంటుందని హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్?-3 స్పష్టం చేసింది. రీఫండ్ పాలసీ, వాలిడిటీ, ప్రయాణికుల హక్కులకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో తెలియజేయాల్సినటువంటి బాధ్యత వారిపైనా ఉంటుందని పేర్కొంటూ బేగంపేటలోని ఎయిర్ ట్రావెల్ ఎంటర్ ప్రైజెస్ ఇండియా లిమిటెడ్‌కు జరిమానా విధించింది. సదరు వినియోగదారుడికి రూ.1,02,616 రీఫండ్ చేయడంతో పాటు రూ.25 వేల పరిహారం, రూ.10 వేల కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని వినియోగదారుల కమిషన్ ఆదేశించింది.అసలేం జరిగిందంటే : హైదరాబాద్ నగరంలోని దోమలగూడకు చెందిన సీహెచ్ అంబికాదేవి 2020 మార్చి 19వ తేదీన హైదరాబాద్ నుంచి సెయింట్‌లూయిస్‌కు బ్రిటిష్ ఎయిర్‌వేస్‌లో వెళ్లేందుకు ఎయిర్ ట్రావెల్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా టిక్కెట్?ను కొనుగోలు చేశారు. ఎయిర్‌పోర్టుకు సకాలంలో చేరుకున్నప్పటికీ బ్రిటిష్ ఎయిర్‌వేస్ చెక్ ఇన్ కౌంటర్ వద్ద బోర్డింగ్‌కు నిరాకరించారు. అందుకు వారు ఎలాంటి కారణాలు చెప్పలేదు. తర్వాత కరోనా కారణంగా ప్రయాణం సాధ్యపడలేదు.దీంతో మళ్లీ 2022లో కొత్తగా టిక్కెట్లను కొనుగోలు చేయాల్సి వచ్చింది. గత టికెట్ రీఫండ్, రీవాలిడేషన్?కు సంబంధించిన వివరాలు అడిగితే సదరు ఎయిర్‌ట్రావెల్ సంస్థ నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో అంబికాదేవి 2025లో కన్స్యూమర్ కమిషన్?ను ఆశ్రయించారు. రాతపూర్వక వివరణ అందించిన ఎయిర్‌ట్రావెల్ సంస్థ తాము కేవలం మధ్యవర్తులం మాత్రమేనని, ఎయిర్‌లైన్స్ తీసుకునే నిర్ణయాలపై తమకు నియంత్రణ లేదని వాదించింది.కేసు పూర్వాపరాలు పరిశీలించిన వినియోగదారుల కమిషన్ ఎయిర్ ట్రావెల్ సంస్థ టికెట్ బుక్ చేయడంలో భాగస్వామి అయినందువల్ల, రీఫండ్ పాలసీ, వాలిడిటీ, ప్యాసింజర్ హక్కుల గురించి సకాలంలో సమాచారం అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొంది. సమాచారంవాలిడిటీ, ప్యాసింజర్ హక్కుల గురించి ఇవ్వకపోవడం, రీఫండ్ విషయంలో నిర్లక్ష్యం చేయడం సేవాలోపమని స్పష్టం చేస్తూ ప్రస్తుత తీర్పు వెలువరించింది. వినియోగదారుడికి రూ.రూ.1,02,616 రీఫండ్ చేయడంతోపాటు రూ.25 వేల పరిహారం, రూ.10 వేల కేసు ఖర్చులను చెల్లించాలని తీర్పు వెలువరించింది. గిఫ్ట్ డెలివరీలో జాప్యం - జరిమానా విధించిన కమిషన్ : మరో ఘటనలో వివాహ వార్షికోత్సవం కోసం ఆర్డర్ చేసిన గిఫ్టును సకాలంలో డెలివరీ చేయకుండా కస్టమర్‌ను ఇబ్బంది పెట్టిన కమల్ వాచ్ అండ్ గిఫ్ట్స్ దుకాణానికి హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-3 జరిమానా విధించింది. రూ.2 వేలు రీఫండ్ చేయడంతో పాటు మానసిక వేదన, అసౌకర్యానికి గాను రూ.5 వేల పరిహారం, రూ.2 వేల లిటిగేషన్ ఖర్చులు చెల్లించాలని గిఫ్ట్స్? దుకాణ యజమానిని ఆదేశించింది. చాంద్రాయణగుట్ట పూల్‌బాగ్‌కు చెందిన మహ్మద్ ఉస్మాన్ 2024 డిసెంబర్ 24వ తేదీన తన 10వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా భార్యకు సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇద్దామని అబిడ్స్‌లోని కమల్ వాచ్ అండ్ గిఫ్ట్స్ షాప్‌నకు వెళ్లి 'బిగ్ హాఫ్ మూన్ ఫొటోఫ్రేమ్ (పర్సనలైజ్డ్ క్రిస్టల్ గిఫ్ట్)'ను కొనుగోలు చేశారు.



## నా కస్టోడియల్ టార్చర్ కేసును వదిలే ప్రసక్తే లేదు



**పశ్చిమగోదావరి జిల్లా మే 13 :** వైసీపీ హయాంలో తనపై నమోదైన కస్టోడియల్ టార్చర్ కేసును వదిలే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, తెలుగుదేశం పార్టీ ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు స్పష్టం చేశారు. ఈ కేసుపై తాను పట్టువదలని విక్రమార్కుడిలా న్యాయం కోసం ప్రయత్నిస్తున్నానని వ్యాఖ్యానించారు. (బుధవారం) పశ్చిమగోదావరి జిల్లాలో రఘురామ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. (గురువారం) తన పుట్టినరోజు అని.. తన కేసు రేపటికి ఐదేళ్లు అవుతుందని తెలిపారు. తన కేసులో మూడో ముద్దాయిగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్నారని ప్రస్తావించారు. శరవేగంగా పోలవరం పనులు..మొదటి ముద్దా యి విచారణకు రాయల్‌గా వచ్చి రాయల్‌గా వెళ్లిపోయారని రఘురామ విమర్శించారు. రెండో ముద్దాయిని, మూడో ముద్దాయిని ఇంకా విచారణకు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. ఈ కేసులో జగన్ రెడ్డి, సునీల్ కుమార్ పేర్లు ఉన్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని తెలిపారు. 2027 జూన్‌లో పోలవరం పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని అన్నారు. పోలవరంతో పాటు తన కస్టోడియల్ టార్చర్ కేసును కూడా పూర్తి చేస్తారనే నమ్మకం తనకు ఉందని చెప్పుకొచ్చారు. మహాసేన రాజేశ్‌తో మాట్లాడుతూ..తనపై మహాసేన రాజేశ్ పెట్టిన పోస్టును చూశానని తెలిపారు. జగన్ రెడ్డిని ఇప్పటివరకు తాను ఎందుకు ప్రశ్నించలేదని రాజేశ్ అడిగారని చెప్పారు. ఈ విషయంపై ఆయనతో మాట్లాడతానని అన్నారు. జగన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే ఆయన చేసిన దారుణాల గురించి తాను మాట్లాడానని చెప్పుకొచ్చారు. రచ్చబండ ద్వారా జగన్ రెడ్డిని ఓడించే వరకు మాట్లాడానని తెలిపారు. ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయారని విమర్శించారు. ఇంకా జగన్ గురించి తాను మాట్లాడేది ఏముందని రఘురామ ప్రశ్నించారు.

## ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు ఇక్కడి నుంచే ఉండాలి

**అమరావతి:** రాజధాని అమరావతిలో త్వరలోనే 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటు లోకి రాబోతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనికి ఎలాంటి అనుమతులు కావాలన్న త్వరగా ఇస్తామని వెల్లడించారు. మంగళగిరి మండలం నిడమర్రులో కిమ్స్ ఆస్పత్రి నిర్మాణానికి సీఎం చంద్రబాబు భూమిపూజ చేశారు. అనంతరం బైసర్ స్కిల్ వర్సిటీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అమరావతిలో కిమ్స్ ఆస్పత్రి, స్కిల్ వర్సిటీకి 23 ఎకరాలను సీఆర్‌డీఏ కేటాయించింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్?, మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ గంటి హరీష్, పలువురు నేతలు పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యసేవలో లక్ష మంది సేవలు అందించే విధంగా తయారు చేయాలని, ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒక్కరు ఇక్కడి నుంచే ఉండాలని అన్నారు. అలానే 1000 మంది ట్రైనీలను సిద్ధం చేస్తామని వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ కలిసి పని మట్నదలుపెట్టారని తెలిపారు. డిసెంబర్ నాటికి భారత్‌కు క్వాంటం కంప్యూటింగ్‌కు చిరునామాకు అమరావతి అవుతుందని రెండేళ్లలో ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు అమరావతి నుంచి సరఫరా చేస్తామని వెల్లడించారు. అలానే విదేశాలపై ఆధారపడకుండా అందరూ కరెంట్



ఉత్పత్తి తయారు చేసుకోవాలని అన్నారు. రూ.2.40కే యూనిట్ కరెంట్ ఉత్పత్తి చేస్తున్నామని కరెంట్ ఛార్జీలు తగ్గుస్తున్నామని సీఎం వివరించారు. లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ: సంపద సృష్టించడం చాలా సులభమని సీఎం అన్నారు. హైదరాబాద్ దేశానికి మెడికల్ హబ్‌గా తయారైందని కొనియాడారు. లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వైద్యులు కూడా ఏఐని నేర్చుకుంటున్నారని చెప్పారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన అరాచకం గతంలో ఎప్పుడూ చూడలేదని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్ష మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని సీఎం స్పష్టం చేశారు. 2027 మే 13న కిమ్స్ ఆస్పత్రిని ప్రారంభిస్తామని వెల్లడించారు. 2028 ఆగస్టు 15 కంటే ముందే విశాఖలో గూగుల్ ఆపరేషన్‌లు ప్రారంభిస్తుందని అలానే 2028 డిసెంబర్‌లోపు ఫేస్ 1 పూర్తి చేయాలని ఆర్సెల్లార్ మిత్తల్‌కు ఆదేశాలు ఇచ్చామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. "ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేయకుండా చర్యలు తీసుకున్నాం. ప్రపంచంలో అనేక మార్పులు వస్తున్నాయి. వైద్యుల కంటే నర్సులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్రంలో ఆరోగ్యానికి రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. యూరియా వేసి పంటలు పండిస్తున్నారు. అందరి ఆరోగ్యం కాపాడే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. భవిష్యత్తులో వర్క్ ఫ్రం హోం వస్తుంది.. ప్రభుత్వంలో కూడా తీసుకొస్తాం. పది కార్లతో కాన్వాయ్‌గా రావడం ఫ్యాషనైంది సెక్యూరిటీ అర్థవంతంగా ఉండాలి. ప్రతి ఇంటిపై సోలార్ పెట్టుకోండి విద్యుత్ ఛార్జీలు చెల్లించే అవసరం ఉండదు. సోలార్ ఏర్పాటు చేసుకునేవారికి సబ్సిడీ కూడా భూములిచ్చిన రైతులకు అండగా ఉంటామని ఫేజ్-2కు పిలుపునిస్తే రైతులు ముందుకొచ్చా రని సీఎం అన్నారు. రాబోయే 20 ఏళ్లలో ప్రపంచంలోనే గొప్పదైన నగరంగా అమరావతి నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక్క అమరావతిపైనే శ్రద్ధ పెట్టట్లేదని విశాఖను విశ్వనగరంగా చేస్తున్నామని వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తున్నామని అక్కడికి అనేక పరిశ్రమలు వస్తున్నాయని వెల్లడించారు. ఏరో స్పేస్ హబ్‌గా అనంతపురం, టెక్నాలజీ హబ్‌గా రాయలసీమ తయారవుతోందని అన్నారు. తిరుపతిలో ఏరో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ వస్తోందని తెలిపారు. అలానే శ్రీసిటీ ఇండస్ట్రియల్ హబ్‌గా తయారైందని సీఎం తెలిపారు. అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు ఉన్నాయని గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుందని చెప్పారు. ప్రధాని ఇచ్చిన పిలుపుపై యువతలో ఆలోచన రావాలని అలానే మోదీ ప్రకటించిన పొదుపు చర్యలను ప్రతి ఒక్కరూ పాటించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఒకట్రెండు రోజుల్లో దీనిపై ప్రభుత్వ పరంగా ఓ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. యుద్ధ పరిస్థితుల వల్ల దేశంపై పలు విధాలుగా భారం పడుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు పౌరులు కూడా బాధ్యతగా ఉండాలని సూచించారు. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించడం ద్వారా విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని వివరించారు. అలానే బంగారం ఉత్పత్తి ప్రాజెక్టు రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కాబోతోందని సీఎం వెల్లడించారు.

# చదువుల్లో సింగపూర్ బెస్ట్' ప్రైవేటు స్కూళ్లలో చదవాలనుకుంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి

**సింగపూర్:** ఉపాధ్యాయులకు పటిష్ఠ శిక్షణ, ఒత్తిడి లేని తరగతులు. క్రిటికల్ థింకింగ్, డిజిటల్ అక్షరాస్యత ఇవి సింగపూర్ పాఠశాల విద్యావ్య వస్థ బలాలు. ఆ దేశంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలి. ఒకవేళ ఎవరైనా ప్రైవేటు స్కూళ్లలో చేరి చదువుకోవాలనుకుంటే ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. మాతృభాషకు ఒక సబ్జెక్టుగా బోధిస్తారు. మన రాష్ట్రంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు సాధించిన 37 మంది 5 రోజుల పాటు సింగపూర్‌లో పర్యటించారు. అక్కడి పాఠశాల విద్య విధానాలపై అధ్యయనం చేశారు. పలు పాఠశాలలను సందర్శించారు. విద్యా వ్యవస్థలోని అనేక అంశాల గురించి తెలుసుకున్నారు. అక్కడ శిక్షణ తరగతుల్లో పాల్గొని ఇటీవల తిరిగొచ్చారు. ఆ వివరాలను ఇక్కడి వారితో పంచుకున్నారు. సింగపూర్ విద్యావ్యవస్థకు సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. బోధన వృత్తికి పెద్దపీట: సింగపూర్‌లో సైన్యం, వైద్యం తర్వాత



ఉపాధ్యాయ వృత్తికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. నియామక ప్రక్రియ ఎంతో పకడ్బందీగా ఉంటుంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు మారేందుకు వారికి ఎప్పటికప్పుడు శిక్షణ ఇస్తారు. ఫలితంగా బోధనలో నాణ్యత గణనీయంగా మెరుగుపడింది. ఉపాధ్యాయుల పనితీరు ఆధారంగా వారికి గ్రేడ్‌లు ఇస్తారు. పదోన్నతులకు ఈ గ్రేడింగే ఏకైక ప్రామాణికం. అంతేకాకుండా, పదోన్నతి పొందిన తర్వాత 6 నెలల తప్పనిసరి శిక్షణ అవసరం. ప్రతి ఉపాధ్యాయుడూ ఏటా కనీసం 100 గంటలు తప్పనిసరిగా శిక్షణ పొం దాలి. ఉపాధ్యాయులు కేవలం ఫెసిలిటేటం ్లగానే ఉంటారు. విద్యార్థులకు తెలిసిన విషయాల ద్వారా వారిని సబ్జెక్టులోకి తీసుకు వెళ్లే విధానంలో బోధన సాగుతోంది. విద్యార్థులకు గ్రేడింగ్: పిల్లలకు మార్కులు ఉండవు. గ్రేడ్లు ఇస్తారు. వెనుకబడిన విద్యార్థులను వదిలేయరు. ఏ సబ్జెక్టులో వెనుకబడ్డారో దానిపై ప్రత్యేక దృష్టి పెడతారు. ప్రతి ఒక్కరి వద్ద ల్యాప్?టాప్ ఉంటుంది. స్వయంగా పిల్లలే పవర్ పాయింట్ ప్రజెంటేషన్? (గ్రూ)లు చేస్తారు. వాటిని తరగతిలో ప్రదర్శిస్తారు. డిజిటల్ లెర్నింగ్?కు అధిక ప్రాధాన్యత ఇస్తారు. అదే విధంగా ఇంటి దగ్గర అభ్యసన కొనసాగుతుంది. 6 నుంచి 12 ఏళ్ల మధ్య ప్రాథమిక విద్య ఉంటుంది. ఆ తర్వాత పరీక్ష నిర్వహించి, గ్రేడ్ల ఆధారంగా విద్యార్థులను సెకండరీ విద్యకు పంపిస్తారు. పిల్లలకు ఒత్తిడి లేకుండా: డిజిటల్ లిటరసీలో సింగపూర్ అగ్రగామిగా నిలుస్తోంది. పిల్లలకు పరీక్షలు తగ్గించి, ఒత్తిడి లేకుండా చేశారు. టర్మ్?లు పూర్తి అయ్యాక 10 రోజుల చొప్పున సెలవులు ఉంటాయి. టర్మ్?లో ఏ పాఠం ఎప్పుడైనా చెప్పొచ్చు. పూర్వ ప్రాథమిక విద్యలో నాణ్యమైన బోధనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పసితనంలోనే చిన్నారులకు బలమైన పునాది వేస్తే ప్రాథమిక తరగతుల్లో ఏ విధమైన ఇబ్బందులు ఉండవని సింగపూర్?లో విద్యా వ్యవస్థ భావిస్తోంది. రాబోయే తరం విజయానికి మార్గదర్శకం: ప్రభుత్వ వ్యూహాత్మక నిర్ణయాలు ఉపాధ్యాయుల నైపుణ్యాలను మెరుగు పరచడం ద్వారా ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంది. అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులను తరగతి గదుల్లో ఏకీకృతం చేయడం ద్వారా విద్యా వ్యవస్థలో గుణాత్మక పరివర్తనకు మార్గం సుగమనం అవుతుంది. ప్రపంచ ప్రమాణాలతో ముందుకు సాగుతూ ఈ ప్రయత్నం రానున్న తరం విజయానికి మార్గదర్శకంగా నిలుస్తుంది.

## డిసెంబర్ నాటికి క్వాంటం కంప్యూటింగ్‌కు చిరునామాగా అమరావతి

**అమరావతి, మే 13:** రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (బుధవారం) పర్యటించారు. ఈ సందర్భంగా నిడమర్రు వద్ద కిమ్స్ ఆస్పత్రికి భూమి పూజ చేశారు. బైసర్ స్కిల్ వర్సిటీ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సంపద సృష్టించడం చాలా సులభమన్నారు. దేశానికే మెడికల్ హబ్‌గా హైదరాబాద్ తయారైందని తెలిపారు. లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తామని.. వైద్యులు కూడా ఏఐని నేర్చుకుంటున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అరాచకం గతంలో ఎప్పుడూ చూడలేదని సీఎం విమర్శించారు. లక్ష మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. 2027 మే 13న కిమ్స్ ఆస్పత్రిని ప్రారంభిస్తామని అన్నారు. 2028 ఆగస్టు 15 కంటే ముందే విశాఖలో గూగుల్ ఆపరేషన్లు మొదలవుతాయని తెలిపారు. డిసెంబర్ నాటికి దేశానికి క్వాంటం కంప్యూటింగ్‌కు చిరునామాగా అమరావతి అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెండేళ్లలో అమరావతి నుంచి ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లు అందించబోతున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు.



రాజధానికి భూములిచ్చిన రైతులకు అండగా ఉంటామని సీఎం స్పష్టం చేశారు. ఫేజ్-2కు పిలుపునిస్తే రైతులు ముందుకొచ్చారన్నారు. బంగారం కొనడంపై అందరూ ఆలోచించాలని సూచించారు. కర్నూలులో బంగారం ఉత్పత్తి మొదలు కాబోతోందని వెల్లడించారు. దేశంలో ఉత్పత్తయ్యే బంగారంలో 50శాతం ఇక్కడే అవ్వబోతోందని చెప్పారు. దీంతో దిగుమతి ద్వారా ఎదురవుతున్న సమస్యలను అధిగమించొచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ హరీశ్, మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. నిడమర్రులో కిమ్స్ ఆస్పత్రి, స్కిల్ వర్సిటీకి సీఆర్‌డీఏ 23 ఎకరాలు కేటాయించిన విషయం తెలిసిందే. రెండేళ్లలో ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందిస్తామని కిమ్స్ అధికారులు తెలిపారు.


## ఏపీలో ఐఏఎస్ అధికారుల బదిలీలు




**నంద్యాల, మే13 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక పరిపాలనా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల బదిలీలకు సంబంధించి ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ అధికారిక ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 950 జారీ చేశారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న ఐఏఎస్ అధికారి గణోర్ సూరజ్ ధనంజయ్‌ను నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీ చేశారు. అదనంగా ఆయనను నంద్యాల జిల్లా అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌గా కూడా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించే దిశగా ప్రభుత్వం ఈ మార్పులు చేపట్టినట్లు సమాచారం. ఈ నియామక ప్రాధాన్యం.. ఆర్థిక శాఖలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేసిన అనుభవం ఉన్న అధికారి కావడంతో, నంద్యాల జిల్లాలో అభివృద్ధి పనుల నిధుల నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమల్లో ఆయన అనుభవం ఉపయోగపడనుంది. జాయింట్ కలెక్టర్ హోదాలో జిల్లాలోని రెవెన్యూ, భూసేకరణచ ఆయన పర్యవేక్షించాల్సి ఉంటుంది. నంద్యాల జిల్లా పాలనా యంత్రాంగంలో ఈ మార్పు తక్షణమే అమల్లోకి రానుంది. జిల్లా సర్వతోముఖాభివృద్ధికిచ ప్రజా సమస్యల కొత్త జాయింట్ కలెక్టర్ నియామకం దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

# ఉపయోగంలో లేని జైళ్లకు మరమ్మతులు ప్రతి జిల్లాలో జైలు ఏర్పాటు చేసే దిశగా ప్రణాళిక

**అమరావతి:** జైలు శాఖ అధికారులు, రాష్ట్ర అగ్నిమాపక శాఖ పనితీరుపై హోం మంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మొత్తం 106 జైళ్లు (ఫంక్షనింగ్ ఢ నాన్-ఫంక్షనింగ్ కలిపి) ఉండగా, అందులో 25 నాన్-ఫంక్షని ంగ్ జైళ్ల వివరాలను ప్రత్యేకంగా జాబితా చేయా లని అనిత ఆదేశించారు. ఉపయోగంలో లేని జైళ్లను మరమ్మతులు చేసి ఇతర జైలు కార్యకలా పాలకు వినియోగించే అవకాశాలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. జిల్లా జైలు ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు : రాజమండ్రి , విశాఖపట్నం జైళ్లలో అధిక రద్దీ ఉన్న నేపథ్యంలో కొన్ని నాన్-ఫంక్షనింగ్ జైళ్లను మరమ్మతులు చేసి ఖైదీలను అక్కడికి తరలించే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. జైళ్లలో రద్దీ తగ్గించేందుకు సమగ్ర కార్యాచరణ నివేదిక సిద్ధం చేయాలన్నారు. కొత్త జిల్లాల్లో కొత్త జిల్లా జైళ్ల స్థాపనపై ప్రతిపాదనలు ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో ఒక జిల్లా జైలు ఏర్పాటు చేసే దిశగా ప్రణాళిక రూపొందించాలన్నారు. జైళ్లతో పాటు



రీహాబిలిటేషన్ డి-అడిక్షన్ సెంటర్స్ : భీమునిపట్నం జైలు కూల్చివేతపై పూర్తి నివేదిక ఇవ్వాలని చెప్పారు. అవసరమైతే చట్టపరమైన చర్య లు చేపట్టాలన్నారు. చింతపల్లి జైలు ప్రస్తుతం నాన్-ఫంక్షనల్‌గా ఉందని, ఐటీడీఏ నిధులతో పునరుద్ధరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జైళ్లతో పాటు రీహాబిలిటేషన్ డి - అడిక్షన్ సెంటర్స్ ఏర్పాటు చేసే అవకాశాలపై నివేదిక ఇవ్వాలన్నారు. ఎన్డీపీఎస్ కేసుల కోసం ప్రత్యేక మాప్స్ కోర్టుల ఏర్పాటు : విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతాల్లో భూముల కేటాయింపు అంశాన్ని పరిశీలించాలన్నారు. ప్రిసన్ డెవలప్ మెంట్ ఫండ్ ఏర్పాటు చేసే అంశంపై ప్రతిపా దనలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీపీఎస్ కేసుల కోసం ప్రత్యేక మాప్స్ కోర్టుల ఏర్పాటు అంశం పై నివేదిక ఇవ్వాలని చెప్పారు. జైళ్లలో సైకియాట్రిక్ సపోర్ట్ అందించే విధానంపై కార్యాచరణ రూపొందించాలన్నారు. ఫోన్ల వినియోగంపై నిఘా : ఖైదీలకు స్కిల్ డెవలప్?మెంట్? ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. పెరోల్‌పై విడుదలైన ఖైదీల పూర్తి వివరాలు సేకరించాలని, పెరోల్ ఖైదీలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు. జైళ్లలో మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నియంత్రించేందుకు ఎన్?ఎల్?జెడి పరికరాలు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని, ఖైదీలు, సిబ్బంది ద్వారా మొబైల్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త వాహనాల అవసరంపై నివేదిక : జైళ్లలో ఆత్మహత్యల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జైళ్లలో నుంచి వీడియోలు బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. స్వల్పకాల దీర్ఘకాల జైలు సంస్కరణలపై ఎస్ఓపి ఆధారిత కార్యాచరణ రూపొందించాలని, జైళ్లశాఖకు కొత్త వాహనాల అవసరంపై నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక కేంద్రాలపై అధికారులతో చర్చ : రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం అగ్నిమాపక కేంద్రాలు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించిన మంత్రి, కొత్తగా ప్రతిపాదించిన ఐదు అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని వారిని ఆదేశించారు. ప్రత్యేకంగా స్థానిక పరిశ్రమల సహకారంతో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలోని పారిశ్రామిక జోన్లలో అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆయన సూచించారు.

# డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసు అనంతబాబు బెయిల్ రద్దు

**అమరావతి:** డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్య కేసులో సాక్షు లను బెదిరించిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనం తబాబుకు సుప్రీంకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రాజమహేంద్రవరం ప్రత్యేక న్యాయస్థానం రద్దు చేసింది. కేసు విచారణ పూర్తయ్యే వరకు ఆయన జైలులోనే ఉండనున్నారు. ఈ నెల 20 నుంచి రెగ్యులర్ విచారణ ప్రారంభం కానుంది. తన డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్య కేసులో సాక్షులను బెదిరించిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు గతంలో సుప్రీంకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను రాజమహేంద్రవరం ప్రత్యేక న్యాయస్థానం మంగళవారం రద్దు చేసింది. నలుగురు సాక్షులకు బెదిరింపులు: హత్య కేసులో బెయిల్‌పై బయట ఉన్న అనంతబాబు నలుగురు సాక్షులను ప్రలోభపెట్టి,



తనకు అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే చంపుతానని బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా వారికి ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున ఇవ్వడం సహా తెల్లకాగితాలపై సంతకాలు చేయించారు. తనకు అనుకూలంగా తీర్పు చెప్పకపోతే చంపుతానని వాట్సప్ కాల్ చేసి చంపుతానని బెదిరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కాకినాడ జిల్లా సర్పవరం పోలీసులు ఏప్రిల్ 24న అనంతబాబును అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. హత్య కేసులో బెయిల్‌పై ఉంటూ సాక్షులను బెదిరించడాన్ని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. సాక్షులను బెదిరించినట్లు ఆధారాలతో నిరూపణ కావడంతో కోర్టు బెయిల్ రద్దు చేసింది. నిబంధనలను ఉల్లంఘించినందున బెయిల్ రద్దు చేయాలని పోలీసుల పిటిషన్ విచారించి బెయిల్ రద్దు చేసింది. పోలీసుల తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు వాదనలు వినిపించగా, బెదిరింపులకు సంబంధించి ఆధారాలతో నిరూపణ కావడంతో బెయిల్ రద్దు చేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు జైలుకే: బెయిల్ రద్దుతో హత్య కేసు విచారణ పూర్తయ్యే వరకు అనంతబాబు జైలులోనే ఉండనున్నారు. ఈ నెల 20 నుంచి విచారణ ప్రారంభించనున్నట్లు న్యాయస్థానం స్పష్టం చేసింది.'2022 మే 19న తన వద్ద చంపిన అనంతబాబు, తదనంతరం నేరాన్ని అంగీకరించారు. 218 రోజుల పాటు జైలు జీవితం గడిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో బెయిల్ రాగా, దాన్ని దుర్వినియోగం చేసి తిరిగి జైలు జీవితం గడపాల్సిన దుస్థితి తెచ్చుకున్నారు. డ్రైవర్ హత్య కేసు విచారణ పూర్తయ్యే వరకూ రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉండిపోనున్నారు.

## గన్నవరంలో పుణె ఇండిగో విమానం అత్యవసర ల్యాండింగ్



**కృష్ణా జిల్లా:** గన్నవరం ఎయిర్‌పోర్టులో పుణె ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. పుణె నుంచి హైదరాబాద్‌కు 187 మంది ప్రయాణికులతో విమానం బయలుదేరింది. అయితే, హైదరాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యేందుకు పరిస్థితులు అనుకూలించలేదు. దీంతో ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాల్లో చాలా సేపు గాలిలోనే చక్కర్లు కొట్టింది ఇండిగో విమానం. అయినా, వాతావరణ పరిస్థితులు ఏమాత్రం అనుకూలించకపోవడంతో పైలట్ విమానాన్ని గన్నవరం విమానాశ్రయం వైపునకు మళ్లించారు. అక్కడికి చేరుకున్న అనంతరం అత్యవసర ల్యాం డింగ్ చేశారు. ఏం జరుగుతుందో అర్థం కాని ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. చివరికి సురక్షితంగా విమానం కిందకు దిగడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, సుమారు రెండు గంటలుగా గన్నవరం ఎయిర్‌పోర్టు రన్‌వేపైనే పుణె ఇండిగో విమానాన్ని అధికారులు నిలిపివేశారు.

# పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా రంగసామి ప్రమాణం- ఐదోసారి సీఎంగా బాధ్యతలు

**పాండిచ్చేరి:** కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఎన్‌డీఏ ప్రభుత్వం కొలువుతీరింది. ఎన్‌డీఏ కూటమి లోని ఆల్ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎ న్ఆర్‌సీ) అధినేత ఎన్ రంగసామి ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. లోక్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ కే కైలాస్‌నాథన్ ఆయనతో ప్రమాణ స్వీ కారం చేయించారు. ఆయనతో పాటు ఇద్దరు మంత్రులు కూడా ప్రమాణం స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఎంపీ మన్సుఖ్ మాండవీయా అధి ష్ఠాన ఇన్‌ఛార్జి నిర్మల్‌కుమార్ సురానా తదిత రులు పాల్గొన్నారు.ఎన్నార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు, బీజేపీ ఎమ్మెల్యే నమశ్శివా యం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే యానాం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్లాడి కృష్ణారావు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం 30 అసెంబ్లీ స్థానాల్లో ఏఐఎన్ఆర్ కాంగ్రెస్ కూటమి 18 స్థానాల్లో విజయం సాధించింది. ఏఐఎన్ఆర్ కాంగ్రెస్ 12, బీజేపీ 4, అన్నాడీఎంకే, ఎల్?జేకే చెరో ఒక స్థానంలో గెలుపొందాయి. ఇక డీఎంకే, కాంగ్రెస్ కూటమి 6 సీట్లు, టీవీకే, స్వతంత్రులు చెరో మూడు స్థానాల్లో విజయం సాధించాయి.సింపుల్ లైఫ్‌స్టైల్‌తో రంగసామిపుదుచ్చేరిలోని తిలాస్‌పేట్టైలో 1950 ఆగస్టు 4న జన్మించిన రంగసామి, వాణిజ్యం, న్యాయ శాస్త్రంలో డిగ్రీ చేశారు. కామరాజర్ అనుచరుడు. నటుడు శివాజీ గణేశన్‌కి వీరాభిమాని. ఇక రంగసామి హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ సాధారణంగా జీవిస్తుంటారు. అవివాహితుడైన రంగసామి ఆయనది సింపుల్ లైఫ్‌స్టైల్. తురచూ బైక్?పై ప్రయణిస్తుంటారు. కాస్త ఖాళీ దొరికితే టెన్నిస్ ఆడుతూ కనిపిస్తారు. అందరి మధ్యా ఉంటూ క్రికెట్ చూడటం ఆయనకు బాగా ఇష్టం.1990 లో రాజకీయా ల్లోకి ఎంట్రీపుదుచ్చేరి మాజీ మంత్రి పెట్టా పెరు మాళ్‌కు సహాయకుడిగా రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. అలా 1990 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున తట్టంచావడి నంచి పోటీ చేయడంతో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. కానీ ఆ ఎన్నికల్లో 989 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత 1991, 1996, 2001, 2006 ఎన్నికల్లో అదే స్థానం నుంచి గెలుపొందారు. 1991లో మంత్రిగా, 2001, 2006లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్‌లో అంతర్గత సమస్యల కారణంగా 2008లో పదవికి రాజీనామా చేశారు.ఎక్కువ సార్లు సీఎంగా బాధ్యతలుఇక రంగసామి 2011 ఫిబ్రవరిలో ఆలిండియా ఎన్నార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి, అదే ఏడాది శాసనసభ ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రి అయ్యారు. పార్టీ ప్రారంభించిన 48 రోజులకే ఆయన అధికారంలోకి వచ్చారు. 2011 ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి పోటీచేసి రెండుచోట్లా విజయ పతాకం ఎగురవేశారు. 2016 ఎన్నికల్లోనూ గెలిచారు. 2011 నుంచి 2016 వరకు పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఉన్నారు. 2016-2021 మధ్య ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 2021 ఎన్నికల్లో యానాం, తట్టంచావడిలో పోటీచేసి, యానాంలో ఓడిపోయారు. 2021 శాసనసభ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఏర్పాటు చేసుకున్న ఎన్నార్ కాంగ్రెస్ విజయం సాధించి నాలుగో సారి సీఎం అయ్యారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రంగసామి రెండు స్థానాల్లో పోటీ చేశారు. తట్టంచావడిలో 4,441 ఓట్ల మెజారిటీతో గెలవగా, మంగళం నియోజకవర్గంలో 7,050 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇప్పుడు ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చరిత్ర సృష్టించారు.అయితే నామినేషన్ దాఖలు చేసేటప్పుడు తనకు రూ.27.99 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు రంగసామి వెల్లడించారు. 12 గ్రాముల బంగారు ఉంగరం, 12 గ్రాముల రెండు కార్లు ఉన్నట్లు పేర్కొన్నారు. తట్టంచావడి మార్కెట్ ప్రాంతంలో రూ.8కోట్ల విలువైన స్థలం, రెండు ఇళ్లు ఉన్నట్లు తెలియజేశారు. ఇవి పూర్వీకుల ఆస్తులు. రూ.28 లక్షల పెట్టుబడులు ఉన్నాయని, వ్యక్తిగతంగా ఒకరికి రూ.30లక్షలు, మరొకరికి రూ.5లక్షలు అప్పు చెల్లించాలని అఫిడవిట్‌లో వెల్లడించారు.



# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు.. రైతులు, రైల్వేలు, పరిశ్రమలకు భారీ ఊతం

**ఢిల్లీ, మే 13 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం (బుధవారం) ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేంద్రమంత్రులతో ప్రధాని చర్చించారు. ఈ భేటీలో పలు నిర్ణయాలకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో పశ్చిమాసియా సంక్షోభం, పెరుగుతున్న గ్లోబల్ ఆయిల్ రేట్స్, ఇంధన సంరక్షణ, వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ క్లాసెస్, బంగారం కొనుగోళ్ల వాయిదాపై చర్చించినట్లు సమాచారం. అలాగే, ఖరీఫ్ సీజన్ మద్దతు ధరల నుంచి కోల్ గ్యాసిఫికేషన్, రైల్వే ప్రాజెక్టులు, విమానాశ్రయ ఆధునికీకరణ వరకు భారీ కేటాయింపులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఖరీఫ్ మద్దతు ధరలకు రూ.2.60 లక్షల కోట్లు..దేశవ్యాప్తంగా రైతులకు మద్దతుగా ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరల (మీఎ్రా) అమలుకు కేంద్ర కేబినెట్ రూ.2,60,000 కోట్ల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా రైతులకు పంటలకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు వ్యవసాయ రంగానికి ఆర్థిక భరోసా లభించనుంది.పెంచిన ధరలివే .ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆయా పంటలకు క్వింటాకు పెంచిన రేట్లు ఇలా ఉన్నాయి.కోల్ గ్యాసిఫికేషన్ పథకానికి రూ. 37,500 కోట్లు..దేశంలో బొగ్గు వినియోగాన్ని ఆధునికీకరించేందుకు కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులకు రూ.37,500 కోట్ల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు ద్వారా దిగుమతి ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించడంతో పాటు దేశీయ పరిశ్రమలకు మద్దతు లభించనుంది.సెమీ హైస్పీడ్ రైల్వేలైన్‌కు గ్రీన్ సిగ్నల్..గుజరాత్‌లో సర్కేజ్ - ధోలేరా మధ్య సెమీ హైస్పీడ్ డబుల్ రైల్వేలైన్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ.20,065 కోట్ల వ్యయాన్ని కేటాయించింది. రైల్వే కనెక్టివిటీ మెరుగుపడి పారిశ్రామిక అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది.నాగపూర్ అంతర్జాతీయ విమానాశ్రయ ఆధునికీకరణ.. మహా రాష్ట్రలోని నాగపూర్ విమానాశ్రయాన్ని ఆధునికీకరించేందుకు కేంద్ర కేబినెట్ ఆమో దం తెలిపింది.



# నీట్ పేపర్ లీక్ కేసు.. మహిళను అదుపులోకి తీసుకున్న సీబీఐ



**మహారాష్ట్ర:** నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు దూకుడు పెంచారు. పేపర్ లీక్ ఘటనపై మంగళవారం కేసు నమోదు చేసిన సీబీఐ అధికారులు వరుసగా పలువురిని అదుపులోకి తీసుకుంటున్నారు. (బుధవారం) ఉదయం రాజస్థాన్‌కు చెందిన మంగీలాల్, దినేశ్‌ను అదుపులోకి తీసుకోగా.. తాజాగా పుణెకు చెందిన ఓ మహిళను విచారణ నిమిత్తం తమ ఆధీనంలోకి తీసుకున్నారు.ఈ కేసుతో సదరు మహిళకు సంబంధం ఉందని అనుమానించిన పుణె పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని సీబీఐకి అప్పగించారు. నింది తురాలిని బిబ్వేవాడి ప్రాంతంలో అరెస్టు చేసినట్లు పుణె పోలీస్ కమిషనర్ అమితేష్ కుమార్ తెలిపారు. తాము విచారించిన అనంతరం సీబీఐ అధికారులకు అప్పగించామని చెప్పారు. అయితే, ఈ కేసులో ఆమె కచ్చితమైన పాత్రను వివరించేందుకు కమిషనర్ నిరాకరించారు. కాగా, అండర్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 3వ తేదీన పరీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో విద్యార్థులు నీట్ పరీక్ష రాశారు.ఈ పరీక్ష రాసేందుకు 23 లక్షల మంది నమోదు చేసుకోగా, 96.92 శాతం మంది హాజరయ్యారు. పరీక్ష రద్దు కావ డంతో 23 లక్షల మంది విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. మరోవైపు విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. పేపర్ లీక్ ఘటనపై పలు విద్యార్థి సంఘాలు మండి ఆందోళనకు దిగుతున్నాయి. విద్యా ర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

# హిందూయిజం ఒక జీవన విధానం- విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి గుడికి వెళ్లడం తప్పనిసరేం కాదు

**న్యూ ఢిల్లీ :**హిందూయిజం అనేది జీవన విధానమని, విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి గుడికి వెళ్లడం లేదా పూజలు చేయడం తప్పనిసరేం కాదని తొమ్మిది మంది న్యాయమూర్తుల సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. హిందూయిజంపై విశ్వాసాన్ని నిరూపించు కోవడానికి ఇంట్లో ఒక దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుందని తేల్చి చెప్పింది. కేరళలోని శబ రిమల ఆలయం సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లతో పాటు దావూదీ బోహ్రాలతో సహా పలు మతాలు పాటించే మత స్వేచ్ఛ పరిధిపై విచారణ జరిపే క్రమంలో బుధవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ ధర్మా సనంలో న్యాయమూర్తులు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్, జస్టిస్ ప్రసన్న బి వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి కూడా ఉన్నారు. శబరిమల ఆలయ ప్రవేశ తీర్పు పునస్సమీక్ష పిటిషన్లపై విచారణశబరిమల ఆలయ ప్రవేశ తీర్పును 2018 సెప్టెంబర్ 28న సుప్రీంకోర్టు ఇచ్చింది. అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెలువరిం చింది. 10 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలను శబరిమల ఆలయం లోకి అనుమతించకపోవడం రాజ్యాంగ విరుద్ధ మని 4:1 మెజారిటీతో ఆనాడు సుప్రీంకోర్టు బెంచ్ తీర్పు ఇచ్చింది. 2018 నాటి ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పునస్సమీక్ష పిటిషన్లపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో 9 మంది న్యాయ మూర్తుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరు పుతోంది. దీనిపై తమ వాదనలను కూడా వినాలంటూ పలువురు మధ్యంతర పిటిషన్లు దాఖలు చేశారు. ఈ విచారణలో భాగంగా 15వ మధ్యంతర పిటిషన్ దాఖలు చేసిన ఒక పక్షం తరఫున అడ్వకేట్ డాక్టర్ జి. మోహన్ గోపాల్ వాదనలు వినిపించారు. ఇప్పుడందరూ వేదాలను అంగీ కరిస్తున్నారా? "హిందూ మతం లోని పలు వర్గాల నుంచే సామాజిక న్యాయం కోసం డిమాండ్ వస్తోంది. హిందూయిజాన్ని ఒక మత వర్గంగా నిర్వచి ంచారు. మతం, తత్వశాస్త్రానికి సంబంధించిన అన్ని విషయాల్లో వేదాలను అత్యున్నత ప్రమాణంగా అంగీకరిం చేవాడే హిందువు అని 1966లో తీర్పు ఇచ్చారు. హిందువులందరి అభిప్రాయా లను తీసుకోక ుండానే గతంలో కోర్టులు ఈవిధంగా ఒక నిర్ణయానికి వచ్చాయి. హిందువుల్లో ఎవ్వరూ ఎప్పుడూ అలా చెప్పలేదు. నాకు వేదాల పట్ల అత్యంత గౌరవం, గొప్ప ఆరాధనా భావం ఉన్నాయి. కానీ, నేడు హిందువులుగా వర్గీకరించిన ప్రతి ఒక్కరూ అన్ని ఆధ్యాత్మిక, తాత్విక విషయాల్లో వేదాలను అత్యున్నత ప్రమాణంగా అంగీకరిస్తున్నారు అన్నది వాస్తవమేనా?" అని మధ్యంతర పిటిషన్ దాఖలుచేసిన ఒక పక్షం తరఫున అడ్వకేట్ డాక్టర్ జి. మోహన్ గోపాల్ సుప్రీంకోర్టులో వాదన వినిపించారు.అందుకే హిందూ మతాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్న స్పందిస్తూ, "అందుకే హిందూ మతాన్ని ఒక జీవన విధానం అంటారు. ఒక హిందువు హిందువుగా ఉండటానికి తప్పనిసరిగా గుడికి వెళ్లడం గానీ, ఏదైనా ఆచారం పాటించడం గానీ అవసరం లేదు" అని ఆమె పేర్కొన్నారు. "ంగా ఉండాల్సిన అవసరం లేదు. ప్రజలు తమ -రాలేరు" అని జస్టిస్ నాగరత్న తెలిపారు. "ఒక వ్యక్తి హిందూ మత విశ్వాసాన్ని నిరూపిం చుకోవడానికి, గుడిసెలో దీపాన్ని వెలిగిం చుకున్నా సరిపోతుంది" అని సీజేఐ జస్టిస్ సూర ్యకాంత్ ఈసందర్భంగా కీలక వ్యాఖ్య చేశారు.



# బలపరీక్షలో నెగ్గిన విజయ్ టీవీకే సర్కార్‌కు అనుకూలంగా 144 ఓట్లు

**చెన్నై:**తమిళనాడులో నూతనంగా కొలువుదీరిన విజ య్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం విశ్వాస పరీక్ష లో గట్టెక్కింది. విజయ్‌కు అనుకూలంగా 144 ఓట్లు, వ్యతిరేకంగా 22 ఓట్లు వచ్చాయి. పీఎంకే, బీజేపీకి చెందిన మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా నిలిచారు. విజయ్ ప్రభు త్వం బల పరీక్షలో నెగ్గినట్టు స్పీకర్ జేజఐ ప్రభా కర్ ప్రకటించారు.మే 13వ తేదీలోగా మెజారిటీ నిరూపించుకోవాలని గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఆదేశించిన నేపథ్యంలో బుధవారం 'ఫ్లోర్ టెస్ట్' నిర్వహించారు. విశ్వాస పరీక్షపై తీర్మానాన్ని సీఎం విజయ్ ప్రవేశపెట్టారు. తమిళనాడు అసెంబ్లీ చర్చ సందర్భంగా తొలుత మాట్లాడిన కాంగ్రెస్ సభ్యులు తాము విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. విజయ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకున్న తొలి మూడు నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వాపక్షాలు విజయ్‌కు మద్దతు ప్రకటి ంచాయి. సీఎం విజయ్ ప్రమాణస్వీకారానికి ముందు గవర్నర్ ఆర్లేకర్ పలుమార్లు తిం`స్కరించిన తీరుపై సీపీఎం అభ్యంతరం వ్యక్తం చేసింది. తమిళనాడులో గవర్నర్ రూల్‌ను అడ్డు కోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం తమిళనాడు హక్కులను కాలరాస్తోందని సీపీఐ ఆరోపించింది. విజయ్ ఐదేళ్లపాటు కొనసాగాలని వీసీకే అశాభావం వ్యక్తం చేసింది. అయితే ఓఎస్?డీగా వ్యక్తిగత జ్యోతిష్యుడిని విజయ్ నియమించడంపై అభ్యతరం వ్యక్తం చేసింది. విజ్ఞానశాస్త్రానికి సీఎం అధిక ప్రాధా న్యం ఇవ్వాలని సూచించిం ది. ఏఎంఎంకే బహిష్కృత ఎమ్మెల్యే కామరాజు సైతం విజయ్‌కు మద్దతు ఇచ్చారు. ఒక్క ఎమ్మెల్యే ఉన్న డీఎండీకే సైతం విజయ్‌కు మద్దతు తెలిపింది.డీఎంకే వాకౌట్డీఎంకేతో పాటు అన్నాడీఎంకే పళని స్వామి వర్గం వ్యతిరేకించాయి. బలపరీక్షకు ముందుగానే విజయ్, తమిళనాడు ప్రజల విశ్వా సాన్ని కోల్పోయారని డీఎంకే నేత ఉధయనిధి స్టాలిన్ ఆరోపించారు. 65 శాతం తమిళనాడు ఓటర్లు విజయ్‌కి వ్యతిరేకంగా ఓటు వేశారని పేర్కొన్నారు. తమ కూటమి పక్షాలతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారని విజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రియల్ ప్రభుత్వం ఉండాలని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఓటింగ్‌కు దూరంగా ఉంటామని చెబుతూ 59 ఎమ్మెల్యేలు ఉన్న డీఎంకే వాకౌట్ చేసింది.తటస్థంగా బీజేపీఅయితే బీజేపీ మాత్రం ఈ ఓటింగ్‌లో 'తటస్థంగా' ఉండాలని నిర్ణయించింది. అన్బుమణి రామదాస్ నేతృత్వంలోని పీఎంకే ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నట్లు వెల్ల



# ఆపరేషన్ స్లడ్జ్ హ్యామర్' ఇరాన్‌పై దాడులకు అమెరికా ప్లాన్ చేస్తున్న కొత్త ఆపరేషన్



**ఇరాన్ :**పై మళ్లీ దాడులకు దిగాల్సివస్తే కాంగ్రెస్ అనుమతి అవసరం లేకుండా చూసేందుకు అమెరికా () సైన్యం కొత్త వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. పేరు మార్చి 'ఆపరేషన్ స్లెడ్జ్ హ్యామర్)' పేరుతో దాడులు చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఆ దేశ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.ఫిబ్రవరి 28న ఇరాన్‌పై చేపట్టిన సైనిక చర్యకు ట్రంప్ యంత్రాంగం 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' అని పేరు పెట్టింది. భీకర యుద్ధం అనంతరం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంతోనే ఆపరేషన్ ముగిసిందని ఇటీవల డొనాల్డ్ ట్రంప్ సర్కారు కాంగ్రెస్‌కు తెలిపింది. మరోవైపు యుద్ధం ముగింపు ప్రతిపాదనల విషయంలో ఇరుదేశాల మధ్య తిరస్కరణల పరంపర కొనసాగుతోంది.ఇరాన్ తమతో ఒప్పందానికి రాకపోతే మాత్రం మరోసారి దాడులకు దిగుతామని ట్రంప్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు. ఈ క్రమంలో చర్చలు విఫలమై ట్రంప్ మళ్లీ యుద్ధం చేపడితే.. అది మరింత తీవ్రంగా ఉంటుందన్న అర్థం వచ్చేలా దానికి 'ఆపరేషన్ స్లెడ్జ్ హ్యామర్' గా పేరు పెట్టాలని అమెరికా సైన్యం యోచిస్తోంది. దీంతోపాటు మరికొన్ని పేర్లను కూడా అది పరిశీలిస్తుంది. ఈ పేరు మార్పుతో కాంగ్రెస్ అనుమతి వచ్చేదాకా కొత్త ఆపరేషన్‌కు 60 రోజుల సమయం దొరుకుతుంది.

# అత్యాచార ఆరోపణల కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ, మే 13:** అత్యాచార ఆరోపణల కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నేరాన్ని, నైతికతను వేర్వేరుగా చూడాలని స్పష్టం చేసింది. పరస్పర అంగీకార సంబంధం అత్యాచారం కాదని పేర్కొంది. పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేశారంటూ ఓ వ్యక్తిపై.. మహిళ ఫిర్యాదు చేశారు. చాలా కాలంగా వీరిద్దరూ పరస్పరాంగీకారంతో సహజీవనంలో ఉన్నారు. అయితే పెళ్లి చేసుకోలేదన్న కారణంతో ఇది అత్యాచారం కిందకు వస్తుందంటూ ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు.. ఈ కేసులో నిందితు డికి బెయిల్ మంజూరు చేస్తూ పలు వ్యాఖ్యలు చేసింది.రాజ్యాంగబద్ధమైన నైతికత, సామాజిక నైతికతకు మధ్య తేడా ఉందని న్యాయస్థానం పేర్కొంది. సమాజం దృష్టిలో తప్పు అయినంత మాత్రాన.. అది నేరం కానక్కర్లేదని అభిప్రాయ పడింది. నేర విచారణలో కేవలం నైతిక విలువల ఆధారంగా శిక్షలు విధించలేమని వెల్లడించింది. యువతీ యువకుల మధ్య సంబంధాలపై న్యాయస్థానం కీలక మార్గదర్శకాలు జారీచేసింది. వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాలని.. చట్టం పరిధిలోనే విచారణ ఉంటుందని జస్టిస్ అనూప్‌కుమార్ తెలిపారు. దీంతో పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేశారన్న కేసులో నిందితుడికి ఊరట లభించింది.

# రోడ్లపైకి వచ్చి జెన్-జీ నిరసనలు చేపట్టాలి

**న్యూ ఢిల్లీ :**నీట్-యూజీ 2026 పరీక్షలో పేపర్ లీకేజీలు, అక్రమాల ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పరీక్ష రద్దు అయిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెన్-జీ (యువత) రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్?) జాతీయ కన్వీనర్? అరవింద్ కేజ్రీవాల్ బుధవారం పిలుపునిచ్చారు. 2014 నుంచి ఇప్పటి వరకు దేశంలో 93 కంటే ఎక్కువ పరీక్ష పేపర్ లీజేకీ ఘటనలు జరిగాయన్నారు. దీని వల్ల 6కోట్లకు పైగా యువత ప్రభావితమయ్యారని ఆరోపించారు. తాజా నీట్-యూజీ పేపర్ లీకేజీల్లో సీనియర్ నాయకుల ప్రమేయం ఉందనే అర్థం వచ్చేలా కేజ్రీవాల్ మాట్లాడారు. కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ ఏవైనా దిద్దుబాటు చర్యలు తీసుకోగలదా అని జెన్-జీని ప్రశ్నించారు. "2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 93 పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయి. వాటిలో మెజారిటీ పేపర్ లీకేజీలు రాజస్థాన్, యూపీ, ఉత్తరాఖండ్, గుజరాత్ లాంటి బీజేపీ ప్రభుత్వాలున్న రాష్ట్రాల్లోనే జరిగాయి. దీనివల్ల 6 కోట్ల మంది యువత నష్టపోయారు. అయితే ఈ రాష్ట్రాల్లో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు ఉండడం కేవలం యాదృచ్ఛికం కాదు. ఇటీవలి నీట్ పేపర్ లీకేజీకి రాజస్థాన్ కేంద్ర బిందువుగా మారిందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఇది ఒక అనుమానాన్ని కలిగిస్తోంది. ఈ కేసులో వారి నాయకుల ప్రమేయం ఉందా అదే నిజమైతే, సీబీఐ మాత్రం ఏం చేయగలదు? నేను జెన్-జీని ఓ విషయం అడగాలని అనుక ుంటున్నాను. ఇది ఇలాగే కొనసాగాలా నేపాల్, బంగ్లాదేశ్‌లో జెన్-జీ యువత రోడ్లపైకి వచ్చి వారి ప్రభుత్వాలనే మార్చగలిగిన ప్పుడు, మన యువత ఈ పేపర్ లీకేజీ ఘటనలో ప్రమేయం ఉన్న మంత్రులను జైలుకు పంపలేరా మీపై నాకు పూర్తి నమ్మకం ఉంది. పేపర్ లీకేజీ విషయంలో ప్రమేయం ఉన్నవారిని నిలదీయండి. వారిని జైలుకు పంపండి. రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపండి. ఈ నీచమైన ఆటను ముగించండి."- కేజ్రీవాల్ ఆప్ నేషనల్ కన్వీనర్నీట్-యూజీ పరీక్షా విధానంలో సంస్కరణలు నీట్-యూజీ నిర్వహణలో గల వ్యవస్థాగత వైఫల్యాలను చూపుతూ, పరీక్షా విధానంలో సంస్కరణలు కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అంతేకాదు, ఎన్‌టీఏ స్థానంలో మరింత పటిష్టమైన, స్వయంప్రతిపత్తి గల సంస్థను ఏర్పాటు చేయాలని కోరింది. నీట్?-యూజీ రీటెస్ట్?ను పర్యవేక్షించడానికి రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన, సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఒక ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని ఫైమా విజ్ఞప్తి చేసింది.మే 3న జరిగిన నీట్-యూజీ పరీక్షను ఎన్?టీఏ రద్దు చేసింది. వాట్సాప్? ద్వారా లీక్ అయినట్లు వార్తలు వచ్చాయి. ప్రాథమిక దర్యాప్తులో అది వాస్తవమేనని తెలిసిందని, అందుకే పరీక్షను రద్దు చేసినట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది. మరోవైపు ఈ కేసు దర్యాప్తును కేంద్రం సీబీఐకు అప్పగించింది.



# ఎన్‌టిఏ వైఫల్యంతో విద్యార్థులకు శాపం !

కొందరు మాఫియాతో చేతులు కలపడం వల్లనే పేపర లీకేజీలు జరుగుతున్నాయి. వారిని గుర్తించాలి. కఠినంగా శిక్షించాలి. నీట్ పేపర్ దోషులకు కఠిన శిక్షలు పడితే తప్ప ఇలాంటి తప్పిదాలు పునరావృతం అవుతూనే ఉంటాయి. ఒకప్పుడు టెన్త్ లేదా ఇంటర్ పరీక్ష పేపర్లు లీక్ అయితే సంబంధిత మంత్రి రాజీనామా చేసేవారు. అంతగా నైతిక బాధ్యత వహించేవారు. కానీ నీట్ పేపర్ లీక్ కావడం లక్షల మంది విద్యార్థుల భవితవ్యాన్ని ప్రమాదంలో పడేసింది. దేశంలో వైద్య విద్య పట్టణ ప్రాంతాల్లోని ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారికే అందుబాటులో ఉంది. సామాన్యులు వైద్య విద్య చదివించడం దాదాపు అసాధ్యమైన పరిస్థితి ఏర్పడింది. గతంలో ప్రతి రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకోవడంతో ఇలాంటి బాధలు ఉండేవి కావు. నీట్‌ను తమిళనాడు అస్సలు ఒప్పుకోలేదు. కానీ 2017లో మోడీ ప్రభుత్వం కేంద్రీకరణ విధానాల్లో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఎను తీసుకొచ్చి, రాష్ట్రాల పరిధిలో ఉన్న వైద్య విద్య ప్రవేశార్హత నీట్ లో భాగం చేశారు. అన్ని పరీక్షలను తన చెప్పు చేతల్లో ఉంచుకోవాలన్న మోడీ ప్రభుత్వ విధానంతో లీక్ లు, అవకతవకలు షరా మామూలుగా మారిపోయాయి. నీట్ విధానం అన్యాయమని, ఈ విధానాన్ని రద్దు చేసి, వికేంద్రీకరించాలని దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. దాదాపు 400 మందితో ఏర్పడిన ఎన్‌టిఎ నీట్ సహా 46 పరీక్షలను సమన్వయం చేయాల్సి ఉండటం, అందులోనూ అనర్హులు, అక్రమార్కులు భాగస్వాములు కావడం వల్ల ఇవాళ నీట్ పరీక్ష రద్దుకు కారణమయ్యింది. గతంలో నాలుగు సార్లు నీట్, ఒకసారి యుజిసి నెట్ లీక్ కావడమే ఇందుకు నిదర్శనం. 2024లో నీట్ యుజి పరీక్ష అవకతవకలపై బీహార్‌లో అరెస్టులు, సకాలంలో పేపర్ ఇవ్వక పోవడం వల్ల గ్రేస్ మార్క్ లు ఇవ్వాల్సి రావడం సహా ఎన్నో అంశాలు కలకలం రేపాయి. చర్చనీయాంశం అయ్యాయి. పూర్తి భద్రతా ప్రోటోకాల్ పాటించామని, జిపిఎస్ ట్రాక్ చేసిన వాహనాలు, ఎ.ఐ నియంత్రిత సిసి టివి, బయోమెట్రిక్, 5 జి జామర్లు వంటి చర్యలు తీసుకున్నామని ఎన్‌టిఎ చెబుతున్నా అక్రమాలు జరుగుతున్నాయంటే పేపర్ లీక్ మాఫియాను అరికట్టడంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యార్థుల కలలను భగ్నం చేసే పేపర్ లీక్ లను అడ్డుకోకపోగా, కనీసం నోరుమెదపని ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉండటం సిగ్గుచేటు. పరీక్షా పే చర్చ అంటూ విద్యార్థులతో చర్చించే ప్రధానికి ఏటా జరుగుతున్న పేపర్ లీక్ లపై కనీసంగా మాట్లాడడం లేదు. అవిశ్రాంతంగా శ్రమించి ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు మరోసారి మానసిక ఒత్తిడి, తల్లిదండ్రులపై ఆర్థిక భారం, అనిశ్చితితో శిక్ష అనుభవిస్తున్నారు. వ్యవస్థ ఇన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంటే మోడీ ఇప్పుడు ఎందుకు మాట్లాడరన్నదే ప్రశ్న. నిజానికి నీట్ పరీక్షను తప్పించి ఆయా రాష్ట్రాలకు మునుపటి మాదిరి ఎంసెట్ నిర్వహించుకునే వెసలుబాటు కల్పించడం మేలు. లేదా నీట్ వైఫల్యాలపై చర్యలు తీసుకోవాలి. సిబిఐ విచారణకు ఆదేశించినా అది ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది కూడా అనుమానమే. పేపర్ లీక్ పై కేంద్రప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి. విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలి. ఈ నెల 3వ తేదీన నిర్వహించిన నీట్ (యూజీ)-2026 పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసింది. పరీక్షను మళ్లీ నిర్వహించటం అనేక మంది విద్యార్థులకు, వారి కుటుంబాలకు ఇబ్బంది కలిగించే నిర్ణయమేనని చెప్పకతప్పదు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. పరీక్ష రద్దు నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సిన దుస్థితి నెలకొంది. సాధారణంగా ఈ అక్రమాలు గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతుంటాయి. అయితే, ఈసారి ఏజెంట్లు ఒకర్ని మించి




మరొకరు సొమ్ము చేసుకునే ఉద్దేశంతో విచ్చలవిడిగా పేపర్‌ను అమ్మటంతో ఈ వ్యవహారం బయటపడింది. ఇలా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం కేవలం కేంద్ర వైఫల్యంగానే చూడాలి. వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) కుంభకోణాలకు ఆలవాలంగా మారడం గర్హనీయం. ఈ నెల 3న జరిగిన నీట్ యుజి 2026 పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని తేలడంతో పరీక్షను రద్దు చేసి, సిబిఐ విచారణకు జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టిఎ) ఆదేశించింది. పేపర్ లీక్, పరీక్ష రద్దుతో 22 లక్షల మంది విద్యార్థులు అనవసరమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పరీక్షలకు 42 గంటల ముందే రాజస్థాన్‌లోని సీకర్‌లో వాట్సాప్ లో అందుబాటు లోకి వచ్చిన 'అంచనా పేపర్' లో కెమిస్ట్రీ, బయాలజీ విభాగాల్లో 120 నుంచి 140 ప్రశ్నలు నీట్ పరీక్షలో వచ్చాయంటే పరీక్ష నిర్వహణలో డొల్లతనం వెల్లడవుతుంది. ఈ పేపర్‌లోని ప్రశ్నలు ప్రిపేరైన విద్యార్థులు 720 మార్కుల్లో 600 వరకు స్కోర్ చేసి ఉండవచ్చున్నది నిపుణుల మాట. ఈ నెల 1 నుండి అంచనా పేపర్ అభ్యర్థులకు చేరిందని, రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకూ విక్రయించారని అధికారులు గుర్తించి, పలువురు నిందితులను అరెస్టు చేశారు. ఏదేమైనా ఇలాంటి విషయాల్లో కేంద్రం కఠినంగా వ్యవహరించాల్సి ఉంది.

---


## చమురు సంక్షోభంతో పొదుపు మంత్రం

**కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను తగ్గించిన ప్రధాని**

**అదేబాటలో హోంమంత్రి అమిత్ షా**

**పలు రాష్ట్రాల సిఎంలు కూడా పొదుపుబాట**

**న్యూఢిల్లీ,మే13:** పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా గత కొంతకాలంగా ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. చమురు దిగుమతులపై ఆధారపడ్డ అనేక దేశాల్లో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారతీయులు కూడా వృథా ఖర్చులు తగ్గించుకుని పొదుపు చర్యలను చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ప్రధాని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ప్రధాని తన కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను సగానికి తగ్గించాలని ఆదేశించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అంతేకాకుండా, విద్యుత్ కార్ల వినియోగాన్ని పెంచాలని కూడా ప్రధాని సూచించినట్టు తెలుస్తోంది. మీడియా కథనాల ప్రకారం, కాన్వాయ్‌లోని కార్ల సంఖ్యను 50 శాతం మేర తగ్గించాలని ప్రధాని భద్రత దళం స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్‌కు (ఎస్‌పీజీ) ఆదేశాలు అందాయి. భద్రతా ప్రొటోకాల్ పాటిస్తూనే పొదుపు చర్యలు చేపట్టాలని ఎస్‌పీజీకి సూచనలు వెళ్లినట్టు సమాచారం. ఈ దిశగా ఎస్‌పీజీ కార్యాచరణ మొదలెట్టినట్టు కూడా తెలుస్తోంది. తన కాన్వాయ్‌లో విద్యుత్ కార్ల సంఖ్యను పెంచేందుకు కూడా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ సూచించినట్టు తెలుస్తోంది. ఇందుకోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న కార్లనే వినియోగించాలని, కొత్తవి కొనవద్దని కూడా ప్రధాని స్పష్టం చేసినట్టు




సమాచారం. ఇకపోతే హోంమంత్రి అమిత్ షా కూడా తన కాన్వాయ్‌లో వాహనాలను తగ్గించుకున్నట్లు వెల్లడించారు. ఇప్పుడున్న కాన్వాయ్‌లో దాదాపు సగం వరకు తగ్గించారని సమాచారం. ఇతర ప్రభుత్వ శాఖలు కూడా ఈ తరహా పొదుపు చర్యలకు సమాయత్తం అవుతున్నట్టు తెలుస్తోంది. ఇంధన పొదుపు కోసం ఏయే చర్యలు తీసుకోవాలనే దానిపై పలు శాఖలు సమీక్షలు జరుపుతున్నాయి. ఇక మధ్యప్రదేశ్, రాజస్థాన్ సీఎంల కాన్వాయ్ కుదింపునకు కూడా సన్నాహాలు జరుగుతున్నట్టు సమాచారం.

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యం




**పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల అనివార్యం**

**ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,మే13:** పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా చమురు ధరలు పెంచక తప్పదనిరిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చున్నారు. స్విట్జర్లాండ్‌లో స్విస్ నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఎఓఈ) నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగితే, ప్రభుత్వం ఆ భారాన్ని వినియోగదారుల పైకి బదిలీ చేసే అవకాశం ఉందని గవర్నర్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. చమురు ధరలు పెరిగితే అది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా వస్తువుల రవాణా ఖర్చులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను కోరారు. బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు వాయిదా వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే బంగారంపై కస్టమ్స్ సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి కేంద్రం పెంచింది. దీంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. గత కొంతకాలంగా చమురు ధరలూ పెంచుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

---

## బంగారం, వెండిలపై కస్టమ్స్ డ్యూటీ పెంపు



**• 6నుంచి 15 శాతానికి పెంచిన కేంద్రం**

**న్యూఢిల్లీ,మే13:** బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్రం తాజాగా పెంచింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను 5 శాతానికి పెంచింది. దీంతో, మొత్తం దిగుమతుల సుంకం 15 శాతానికి చేరింది. గతంలో ఇది 6 శాతంగా ఉండేది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 95.75కి పతనమైన నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని పెంచింది. బంగారం వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. వెండి వినియోగంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశీయ అవసరాల కోసం భారత్ ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇక ఈక్విటీ మార్కెట్‌లో రాబడులు మందగించిన నేపథ్యంలో గతేడాది భారత్‌లో బంగారానికి డిమాండ్ పెరిగింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఆధారిత ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 186 శాతం మేర పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నందున కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గవచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బంగారం, వెండి దిగుమతుల కట్టడి కోసం ఇటీవల ప్రభుత్వం 3 శాతం ఐజీఎస్‌టీ విధించింది. దీంతో, బ్యాంకులు దిగుమతులకు దాదాపు నెల రోజుల పాటు బ్రేక్ చెప్పాయి. ఫలితంగా ఏప్రిల్‌లో దిగుమతులు 30 ఏళ్ల నాటి కనిష్ఠాన్ని తాకాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునేందుకు దేశ ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ ఆదివారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

## దెబ్బమీద దెబ్బ

ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్న వేళ.. ఎరువుల కంపెనీలు అదను చూసి రైతులను దెబ్బకొట్టాయి. అమెరికా- ఇరాన్ యుద్ధం వల్ల ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయంటూ దేశంలోని ఎరువుల కంపెనీలు ధరలను భారీగా పెంచేశాయి. ఈ ధరలు తక్షణం అమల్లోకొస్తాయని తెలిపాయి. అంతర్జాతీయంగా గ్యాస్, చమురు, ముడి సరుకుల ధరల పెరుగుదల, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను సాకుగా చూపి సబ్సిడీ పెంచాలని కంపెనీలు కేంద్రాన్ని కోరాయి. కానీ, సబ్సిడీ పెంపునకు అంగీకరించకుండా కంపెనీలే ధరలు పెంచుకోవడానికి మోడీ సర్కార్ అనుమతినిచ్చింది. అంతర్జాతీయంగా ఇలాంటి విపత్తులు ఎదురైనప్పుడు కేంద్రమే ఆ భారాన్ని భరించి రైతులపై పడకుండా చూడాలి. కానీ, కంపెనీలకే ఆ అధికారాన్ని అప్పగించడం ద్వారా ఈ ప్రభుత్వం రైతులపక్షం కాదు, కార్పొరేట్ పక్షమేనని మరోసారి రుజువైంది. ప్రస్తుతం కాంప్లెక్స్ ఎరువుల ధర యాభై కిలోల బస్తాపై రూ.225 నుంచి 300 వరకు, ఎంఓపీ (పొటాషియం) రేటు బస్తాకు రూ.125 పెరిగింది. ఇలాంటి ప్రభావం ఉన్నప్పుడు ఉత్పత్తి ఖర్చులు పెరిగితే కేంద్రం సబ్సిడీ ఇవ్వాలి. అంతేగాని ధరలు పెంచు కోవడానికి అనుమతి ఇవ్వడమేంటని రైతుసంఘాలు, మేధావుల ప్రశ్న. ప్రపంచ దేశాల్లో రైతు లను, వ్యవసాయాన్ని ఆదుకోవా లంటున్న ఆయా ప్రభుత్వాలు.. మన దేశంలో పాలకులు రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ వారిని సాగుకు దూరం చేస్తున్నాయి. ఇప్పటికే ధర బాగున్నా చీడపీడలతో మిరప దిగుబడులు పతనమయ్యాయి. ఎక్కువ మొత్తంలో మక్కలు దిగుబడులొచ్చినా




ధర లేదు. వానాకాలంలో పత్తి, పెసర పంటలు అధిక వర్షాలతో దెబ్బతిన్నాయి. వరి పంట పరిస్థితి అప్పుడు ఇప్పుడూ అదే పరిస్థితి. ఇప్పటికే గిట్టుబాటు ధరలు లేక అప్పులపాలై ఎంతోమంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. పంటను అమ్ముకోలేకఎన్ని ఇబ్బందులు పడుతున్నారో చూస్తున్నాం. కుప్పల మీదే ప్రాణాలు విడుస్తున్నారు. ఈ సమయంలో రైతులకు భరోసా కల్పించాల్సిన కేంద్రం ఎరువుల ధరలు పెంచడానికి అనుమతినివ్వడం బాధ్యత నుంచి తప్పుకోవడమే అవుతుంది. వ్యవసాయ రంగంలో విత్తనం తర్వాత అత్యంత కీలకమైనది ఎరువు. ముఖ్యంగా యూరియా, డీఏపీ, పొటాష్, ఎన్పీకే వంటి ఎరువులు లేకుండా సాగు అసాధ్యం. కానీ ఈ ఎరువుల ధరలు ప్రతి ఏడాది పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి సరుకుల ధరలు పెరిగాయని, దిగుమతి ఖర్చులు అధికమ య్యాయని, ఉత్పత్తి వ్యయం పెరిగిందని కంపెనీలు చెబుతుంటాయి. పైకి కంపెనీలు చెప్పినట్టు కనిపిస్తున్నా.. ప్రభుత్వమే వారి చేత ఈ మాటలు చెప్పిస్తున్నదన్న విమర్శల్ని కొట్టిపారేయలేం.

# స్వాతంత్ర్య భారత పార్లమెంటు తొలి సమావేశం... ప్లాటినం జూబ్లీలోకి అడుగిడిన వేళ...




స్వాతంత్ర్య భారత పార్లమెంటు తొలి సమావేశాలు న్యూ ఢిల్లీలోని పార్లమెంటు భవనంలో 1952 మే 13న ప్రారంభమైన చారిత్రక ఘట్టానికి 74 ఏండ్లు పూర్తయి 75 వ వసంతంలోకి ప్రవేశించి అమృతోత్సవం ( ప్లాటినం జూబ్లీ ) సంబరాలు జరుపుకొనే తరుణంలో నాటి మధుర స్మృతులను నెమరువేసుకుందాం.మహాత్మా గాంధీ నేతృత్వంలో సుదీర్ఘ కాలం పోరాడి భారతమాతను బ్రిటిష్ వారి దాస్యశృంఖలాల నుండి విముక్తి గావించినా ... రాజ్యాంగ రచన, ఆమోదం, స్వాతంత్ర్య భారతదేశ తొలి ఎన్నికలు ముగిసి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడలోకి రావడానికి సమారు నాలుగేళ్ల సమయం పట్టింది.రాష్ట్రపతి, లోక్ సభ, రాజ్యసభలతో కూడిందే పార్లమెంటుగా భారత రాజ్యాంగం పేర్కొంది. ఐదేండ్ల కాలవ్యవధికి భారతావనిలోని అర్హతగల ఓటర్లు ఎన్నుకున్నదే లోక్ సభ. రాష్ట్ర, అసెంబ్లీలు గల కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభ సభ్యులు నిర్దేశిత సంఖ్యలో ఎన్నుకోవడం ద్వారా మరియు వివిధ రంగాలకు చెందిన 12 మంది సభ్యులను రాష్ట్రపతి నేరుగా నియమించడం ద్వారా ఏర్పడేదే రాజ్యసభ.

పండిట్ జవహర్లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, బి ఆర్ అంబేద్కర్, విజయలక్ష్మీ పండిట్, జగ్జీవన్ రామ్, శ్యాం ప్రసాద్ ముఖర్జీ, సుచేత కృపలానీ, కె కామరాజ్ , రాజ్ కుమారీ అమృత్ కౌర్, గుల్జార్ లాల్ నందా, కందాల సుబ్రహ్మణ్య తిలక్, ఆర్ వెంకట రామన్, వి వి గిరి వంటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు తొలి పార్లమెంటు సభ్యులు. 1951 అక్టోబర్ 25 నుండి 1952 ఫిబ్రవరి 21 వరకు జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 489 మంది సభ్యులకు గాను 398 మంది ఎన్నికయ్యారు. వీరిలో జవహర్లాల్ నెహ్రూ నాయకత్వంలో జాతీయ కాంగ్రెస్ పార్టీకి 364 , అజయ్ ఘోష్ నాయకత్వంలోని కమ్యునిస్టు పార్టీ ఆఫ్ ఇండియా 16, నరేంద్ర దేవ్ నాయకత్వంలోని సోషలిస్టు పార్టీ 12 స్థానాల్లో గెలుపొందగా మిగిలిన స్థానాల్లో ఇతర పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు. 17, 32, 12, 343 మంది ఓటర్లుగా గుర్తించగా 44.7 శాతం పోలింగ్ నమోదైంది. వివిధ కారణాల వలన మిగిలిన స్థానాలకు ఉప ఎన్నికల ద్వారా భర్తీ చేసారు. దీని మూలంగా వివిధ మాధ్యమాల్లో తొలి లోక్ సభ ఎన్నికల్లో గెలుపొందిన సభ్యుల సంఖ్య రకరకాలుగా పేర్కొన్నారు. గణేష్ వాసుదేవ్ మావ్లాంకర్ లోక్ సభ మొదటి స్పీకర్ గా సమర్థవంతంగా పనిచేసి సభలో అనేక ఉత్తమ సాంప్రదాయాలను నెలకొల్పారు.రాజ్యసభ ఏర్పాటు విషయంలో రాజ్యంగ సభ్యుల మధ్య, తదనంతర కాలంలో రాజకీయ పండితులు, నాయకులు మధ్య ఏకాభిప్రాయం లేదు. అయినా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే సభగా దీనిని కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ గా మొదట నామకరణం చేసి తదనంతరం 1954 ఆగష్టు 23న రాజ్యసభగా మార్చారు. పెద్దల సభగా, ఎగువ సభగా ఈసభను గౌరవిస్తారు. ఆరేండ్ల కాలపరిమితితో రాష్ట్రాల నుండి ఈ సభ్యులను ఎన్నుకొంటారు. అయితే రెండేళ్లకోసారి మూడవవంతు మంది సభ్యులు తొలగిపోతారు. ఆ స్థానాలకు ఎన్నికలు జరిగి కొత్త సభ్యులు వచ్చేలోగా రెండింట మూడు వంతుల సభ్యులు సభలో ఉంటారు. అందుచే రాజ్యసభ శాశ్వతసభ. రాజ్యసభకు వివిధ రంగాల్లో నిష్ణాతులైన 12 మందిని రాష్ట్రపతి నియమిస్తారు. ఉప రాష్ట్రపతి ఎక్స్ అఫిషియో సభ్యులుగా రాజ్యసభకు అధ్యక్షునిగా వ్యవహరిస్తారు. తాత్వికుడు, విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, రాజకీయాలకు అతీతుడైన సర్వేపల్లి రాధాకృష్ణన్ తొలి ఉప రాష్ట్రపతి గా రాజ్యసభ నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచి దశాబ్దం పాటు రాజ్యసభ అధ్యక్షునిగా పనిచేశారు. వివాదరహితునిగా పేరొందిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అనంతరం భారతదేశం రెండవ రాష్ట్రపతిగా సేవలందించిన దార్శనికుడు. రాజ్యసభ ఛైర్మన్ తో పాటు సభ్యులు డిప్యూటీ ఛైర్మన్ ను తమలో ఒకరిని ఎన్నుకుంటారు. మొదటి రాజ్యసభ లో 216 మంది సభ్యులుండగా ఎస్ వీ కృష్ణమూర్తి రావు డిప్యూటీ ఛైర్మన్ గా సేవలందించారు.రాజ్యసభ నుండి ఇందిరాగాంధీ, మన్ మోహన్ సింగ్, దేవెగౌడ వంటివారెందరో ప్రధానమంత్రి గా దేశాన్ని పాలించారు.

ఉపరాష్ట్రపతిగా , రాజ్యసభ ఛైర్మన్ గా సేవలందించిన మహనీయులెందరో భారతదేశం అత్యున్నత స్థానమైన రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, శంకర్ దయాళ్ శర్మ, కె ఆర్ నారాయణ్, వి వి గిరి తదితరులు.తొలి లోక్ సభ, రాజ్యసభ సభ్యులుగా ఎక్కువ మంది స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తి గలవారు ఎన్నిక కావడం, రాజ్యాంగ సభ అధ్యక్షులు డా.రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతి కావడం, బహుముఖ ప్రజ్ఞాశాలి, సోషలిస్టు, లౌకికవాది, ప్రజాసంక్షేమం, దేశ ఔన్నత్యాన్ని కాంక్షించే పండిట్ జవహర్లాల్ నెహ్రూ ప్రధానిగా సేవలందించడం , వివిధ పార్టీల నాయకులు పరస్పర సహకారంతో సభను నడిపించడంతో స్వాతంత్ర్య భారత తొలి పార్లమెంటు ఆదర్శంగా నిలిచింది.

చౌధరి రాధాకృష్ణ, గాంధేయవాది
జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, శ్రీకాకుళం.

## పలు శుభకార్యలలో పాల్గోన్న ఇల్లందు ఎమ్మెల్యే సతిమణి కోరం లక్ష్మీ కనకయ్య



ఇల్లందు న్యూస్:-ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఇల్లందు మండలం, మున్సిపాలిటి పరిధిలో జరిగిన పలు శుభకార్యా లలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి పాల్గోని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఇల్లందుమున్సిపాలిటి వైస్ చైర్మెన్ పెండేల రాజు, ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాం మహేష్,సర్పంచుల సంఘం గౌరవఅధ్యక్షురాలు పాయం స్వాతి, మున్సిపాలిటి కోఆప్షన్ మెంబర్ మడుగు సాంబమూర్తి, సర్పంచులు అరెం ప్రియాంక,తాటి యశోద,ముడు సరస్వతి,గుగులోత్ నాగార్జున్,పాయం లలిత,సొసైటి డైరెక్టర్ కునుసోత్ రాము,నాయకులు మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్టి బాబు,రాంమూర్తి,బోళ్ళ సూర్యం,తాటి భిక్షం,కాకటి భార్గవ్,మాజీ సర్పంచ్ కల్తీ పద్మ,చెన్నూరి క్రిష్ణ,చెన్నూరి శ్రీను, ఉపేందర్, ఉల్లింగ సతీష్, దండుగుల శివ, ప్రసన్న కుమార్,తదితరులు పాల్గోన్నారు.

## బద్రీనాథ్ లో సాధువులకు అల్పాహార పంపిణీ



బద్రీనాథ్:హిమాలయ పర్వత శ్రేణుల్లో కొలువైన కలియుగ వైకుంఠం బద్రీనాథ్ లో సాధువులకు శ్రీ ధ్యాన అంజనీ పుత్ర ఆశ్రమం వ్యవస్థాపకులు గత 20 ఏళ్ళ హిమాలయ తపస్వి శ్రీ శ్రీ శ్రీ హనుమంత్ బ్రహ్మచారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హనుమాన్ జయ ంతి సందర్భంగా నిర్వహించారు. ఈ మహా కార్యక్రమం సర్వ సనాతని సుఖినోభవంతు అధ ర్మస్య నాశోస్తు సనాతన ధర్మం ఫరిడ విల్లాలనే సత్ సంకల్పంతో దేశ రక్షణ కోసం చేశామని అనుగ్రహా భాషణం చేశారు ఈ కార్యక్రమంలో మహంత్లు, సాధువులు పాల్గొని విజయవంతం చేశారు

## బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలి

- బండి బెదిరింపు వ్యాఖ్యలు సరికావు
- ప్లకార్డులతో నిరసన తెలిపిన జేబీపీ శ్రేణులు



**కొత్తగూడెం, మే 13 :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపి)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన బండి సంజయ్ తనయుడిపై ఫోక్సో కేసు నమోదై ఐదు రోజులు గడుస్తున్నా నిందితున్ని అరెస్టు చేయకపోవడం లోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించాం ు!!??.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలు కలిసి ఈకేసును నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.బాధ్యతగల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ తన కొడుకుని పోలీసులకు చిక్కకుండా దాచిపెట్టి తెలంగాణ సమాజానికి ఏం సందేశం ఇద్దామనుకుంటున్నారని నిలదీశారు.నిజంగా బండి సంజయ్ కు ఈ కేసులో ప్రమేయం లేకపోతే రోజు పలికే భద్రాచల శ్రీ రామచంద్రుని మీద ప్రమాణం చేసి భాధితురాలితో కానీ,భాధితురాలి కుటుంభ సభ్యులతో కానీ మాట్లాడలేదని ప్రమాణం చేస్తారా అని సవాల్ విసిరారు.నిన్న బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు కేసును నిర్వీర్యం చేసేలా అధికారులను ,రాజకీయ పార్టీలను బెదిరించే ధోరణితో ఉన్నాయని తక్షణమే హైకోర్టు జోక్యం చేసుకొని బండి సంజయ్ పై సుమోటోగా కేసు నమోదు చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం తూతూమంత్రంగా సిట్ వేసి చేతులు దులుపుకోవడం సరైంది కాదని దెప్పిపొడిచాడు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని రేవంత్ రెడ్డి సర్కార్ ఈ విషయంలో ఎంత బద్నాం కావాలో అంత అయిందని,ఇప్పటికైనా సోయి తెచ్చుకుని బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్,వినయ్,సోనూ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెండి బంగారు నగలు కొనేటప్పుడు హాల్ మార్క్ ముద్రను చూడాలి రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు శంకర్లాల్ చౌరస్తా



ఇల్లందు న్యూస్ :- మహిళలు ప్రజలు బంగారు వెండి నగలు కొన్ని సందర్భంలో ఆ బంగారం వెండి వెనకాల భారత ప్రభుత్వం గుర్తించిన హాల్ మార్క్ ముద్రను చూడాలని ఏదో ఒక ముద్రను ఉంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు శంకర్ లాల్ చౌరస్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవివాహ కార్యాలయాలకు శుభ కార్యాయలకు ప్రజలు, మహిళలు బంగారం వెండి నగలు కొనే సందర్భంలో జరుగుతున్నటువంటి మోసాలపై ప్రతి వినియోగదారుడు ప్రశ్నించవలసినటువంటి అవసరము ఉన్నదని, వినియోగదారులకి స్వచ్ఛమైన నాణ్యమైన నగలు బంగారం వెండి లభించేలా పారదర్శకంగా ఉండేలా చూడాలని గత కొన్ని సంవత్సరాలుగా వినియోగదారుల సంఘాల నేతల ప్రయత్నం మేరకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బి ఐ ఎస్ )భారత్ లోని నాణ్యత ప్రమాణాల సంస్థ నాణ్యతను పరిశీలించి హాల్ మార్క్ అనే నగలపై ముద్ర మరియు కోడ్ నెంబర్ను ముద్రిస్తుందని ప్రతి నగకు సర్టిఫికెట్ ఉంటుందని పూర్తి వివరాలు తెలిపిన అటువంటి విధానాన్ని నగర వ్యాపారులు అమలు జరిపిందని, గతంలో హాల్ మార్క్ నగలు మాత్రమే విక్రయించాలి అనే నీబంధన కొన్ని పట్టణాలకు మాత్రమే పరిమితమై ఉండేది, ప్రస్తుతం ప్రతి పట్టణం ప్రతి గ్రామంలో కూడా హాల్ మార్క్ మాత్రమే విక్రయించాలని నిబంధన అమలులోకి వచ్చిందని, హాల్ మార్క్ లేని నగలను విక్రయించడం నేరముగా పరిగణించబడుతుందని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (సిఏటిసిఒ) అధ్యక్షుడు శంకర్ లాల్ చౌర్రస్య తెలిపారు. నాణ్యత విషయానికి వస్తే 24 క్యారెట్లు స్వచ్ఛమైన బంగారం ఇదివరకు బిస్కెట్ రూపంలో లభిస్తుందని, నగలు తయారు చేయించుకోవాలనుకుంటే ఏదో లోహాన్ని కలుప వలసి ఉంటుంది, అది వెండి కానివ్వండి రాగి కానివ్వండి కలపడం జరుగుతుంది ఇది కలపడం వల్ల కల్పిన శాతాన్ని బట్టి 22 క్యారెట్లు, 20 క్యారెట్లు,18 క్యారెట్లు, మార్కెట్లో లభిస్తుందని, ప్రస్తుతం మార్కెట్లో 14 క్యారెట్ల నగలు అందరికీ అందుబాటు ధరలో ఉండాలని ఉద్దేశంతో 14 క్యారెట్ల 9 క్యారెట్లబంగారాన్ని కూడా విక్రయించే ఆకాశాన్ని ప్రభుత్వాలు కల్పించాలని అన్నారు. బంగారం తో పాటు వెండి నగలను కూడా హల్ మార్క్ పద్ధతి కిందికి తీసుకు రావడం జరిగినదని, 22 క్యారెట్స్ బంగారం అంటే 91.6% స్వచ్ఛత కలిగి ఉంటుందని, చెల్లించే సమయంలో 91.6 మాత్రమే ధర చెల్లించవలసి ఉంటుందని, క్యారెట్లను బట్టి ధరలు మార్పు ఉంటాయనే అనే విషయాన్ని గమనించాలని , కానీ ప్రస్తుతం మార్కెట్లో విక్రయదారులు,కొంతమంది విక్రయించే షాపు యజమానులు ఏదో ఒక ముద్ర నగల పై ముద్రించి నాణ్యమైన బంగారం అని విక్రయిస్తూ ఉంటారని,ఈ మధ్యకాలంలో వినియోగదారుల చైతన్య కార్యక్రమాల్లో ఇట్టి విషయాలను తెలియపరిచినప్పుడు కొంతమంది మహిళా సోదరీమణులు ధరించిన ఉంగరం పైన ఉన్నటువంటి ముద్రను పరిశీలిస్తే హాల్ మార్క్ ముద్ర కాకుండా అదేదో ముద్ర వేసి చూయించి విక్రయించినట్టు తెలిసిందన్నారు. వినియోగదారులు వెండి బంగారు నగలు కొనుగోలు చేసే ముందు తప్పనిసరిగా వారి వారి ఫోన్లలో దీ×ూ జాూ=జు-ూూూూ డౌన్లోడ్ చేసుకుని నగలపై ఉన్నటువంటి హాల్ మార్క్ ముద్ర మరియు ఆరు అంకెల ఎఖ×ఇ కోడ్ నెంబర్ను ఎంటర్ చేసిన యెడల ఆ బంగారు నగల యొక్క వివరాలు మొత్తము ఎన్ని క్యారెట్లు ఉందో ఎప్పుడు తయారు చేయబడిందో వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు.అలాంటివి ఏమి లేని సందర్భంలో యాప్ ద్వారా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదును నమోదు చేయవచ్చని, కొనుగోలు చేసే నగలు ఎంత శాతం అనే వివరాలతో కూడిన రసీదు తీసుకోవడం మర్చిపోవద్దని శంకర్ లాల్ చౌరస్య అన్నారు.

# ప్రతిపల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం కూనంనేని సాంబశివరావు

- రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన



సుజాతనగర్ : నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని, గ్రామీణ రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం, సర్వారం గ్రామపంచాయతీ పరిధిలోని కంకరమిల్లు నుంచి గోపతండా వరకు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. తన నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామానికి బిటి, సిసి రోడ్ల సౌకర్యం కల్పించాలన్నదే తన లక్ష్యమని, అందుకోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, శక్తివంచన లేకుండా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈ పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తన ప్రయాణం సాగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సహకార సంఘం అధ్యక్షులు హనుమంతరావు, ఎంపీడీవో భారతి, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, పి ఆర్ డిఈ నాగేందర్, ఎంపీఓ శ్రీనివాస్, ఏఓ నర్మదా, ట్రాన్స్కో ఏఈ కిషన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లెనిన్ నాగేందర్, సర్పంచులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ పునర్వ్యవస్థీకరణ





హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ను పునర్వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం మే 11, 2026 న అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మిని కమిషన్ ఛైర్పర్సన్గా నియమించగా, శ్రీమతి కాసోజు శంకరమ్మ, శ్రీమతి చిత్యాల శ్వేత, శ్రీమతి శశికళ యాదవ రెడ్డి, శ్రీమతి సదా లక్ష్మి, శ్రీమతి ఎన్. రాధా భాయ్, మరియు శ్రీమతి ఉజ్మా ఆషై షాకిరాలను సభ్యులుగా నియమిం చారు. తెలంగాణ మహిళా కమిషన్ చట్టం, 1998లోని సెక్షన్ (5) ప్రకారం జరిగిన ఈ నియామకాలు, వారు బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఐదు సంవత్సరాల కాలపరిమితి వరకు అమలులో ఉంటాయి. గవర్నర్ పేరిట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జారీ చేసిన ఈ నియామకానికి సంబంధించిన సేవా నిబంధనలను మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ విడిగా ప్రకటించనుంది.

# అశ్వారావుపేటకు హార్టికల్చర్ కళాశాల తీసుకొచ్చిన ఎమ్మెల్యే జారె

ఎన్నికల హామీ నిలబెట్టుకున్న ప్రజాపెన్నిధి

**అశ్వారావుపేట, మే 13 :** అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం సమీపంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు హార్టికల్చర్ కళాశాలను అశ్వారావుపేటకు తీసుకొచ్చినట్లు తెలిపారు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావించి నిరంతర కృషి ఫలితంగానే ఈ కళాశాల మంజూరు సాధ్యమైందన్నారుఈ హార్టికల్చర్ కళాశాల ప్రారంభోత్సవం రేపు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఘనంగా జరగనుందని తెలిపారు ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని పలు జిల్లాల రైతులు వ్యవసాయ అధికారులు వ్యవసాయ నిపుణులు హాజరు కానున్నారని చెప్పారుఅదేవిధంగా వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి ఆధునిక సాగు విధానాలు రైతుల ఆదాయ వృద్ధికి సంబంధించిన అంశాలపై రేపు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు హార్టికల్చర్ కళాశాల ఏర్పాటుతో




అశ్వారావుపేట ప్రాంత యువతకు నాణ్యమైన వ్యవసాయ విద్య అందుబాటులోకి రావడంతో పాటు రైతులకు సాంకేతిక పరిజ్ఞానం మరింత చేరువ అవుతుందని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రైతు ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క కెమెరా 100 మంది పోలీసులతో సమానం

- సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం
- (మేడారం )నార్లపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై అచ్చ కమలాకర్

**ములుగు జిల్లా (ప్రతినిధి) :**ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని అన్నారు ఎక్కడ ఏమి జరిగిన సమాచారాన్ని తొందరగా పసిగట్టవచ్చని ఎస్సై కమలాకర్ అన్నారు. గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యము లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి అని అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేర చరిత్రను అరికట్టడానికి ఉపయోగపడతాయని, ఈరోజులలో ఎక్కడ ఏమి జరుగుతుందో



తెలియని పరిస్థితి ఏక్షణములో ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియని విషయం గ్రామములో సీసీ కెమెరాల నిఘాలో ఉంటుందని, గ్రామంలో ఎలాంటి క్రైమ్ జరిగిన పోలీసులకుఉపయోగపడుతుందన్నారు. ఈ సీసీ కెమెరాలో గ్రామంలో జరుగుతున్న మంచి చెడు విషయాలనుగుర్తించడానికి ఉపయోగపడతాయన్నారు. సైబర్ నేరగండ్లు ఎక్కువైపోయ్యారు గ్రామాలలో గాని మండలంలో గాని జిల్లాలలోగాని పట్టణాలలో గాని అక్కడ అక్కడ ఎక్కడో ఒక్క చోట రోజు రోజుకు బాగదొంగతనాలు జరుగుతున్నాయి పసిగట్టే గుణం ఉండాలి ప్రతి ఒక్కరికీ అని అన్నారు సెల్ ఫోన్లు కొత్త వాళ్ళకు ఇవ్వకండి ఫోన్ సమాచారంతో జరుగుతున్నాయి దుకాణం యజమానులు అందరూ జాగ్రత్తగా వహించాలి అని అన్నారు అవసరం ఉన్న వాళ్ళు సీ సీ కెమెరాలు ఉపయోగించుకొండి

# గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు వృత్తి నైపుణ్యాలలో శిక్షణలు అందించాలి

**– టీజీ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ బి. యం**

**భద్రాద్రి కొత్తగూడెం :**ఐటీడీఏ ఆధ్వర్యంలో నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులకు వృత్తి నైపుణ్యాలలో శిక్షణలు అందించి జీవనోపాధి పెంపొందిం చుకోవడానికి జి పి తండాలవారీగా యువతీ యువకులను గు ర్తించి దానికి సంబంధించిన ప్రతిపాదనలో సోమవారం నాటికి సమర్పించాలని తెలంగాణ రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ బి.యం సంబంధిత ఐటిడిఏ పీవో లకు ఆదేశించారు. బుధవారం నాడు హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్ నుండి అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి ట్రైకర్ జిఎం శంకర్రావు, స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్ మరియు ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐటీడీఏల వారీగా గిరిజన యువతి యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ అందించడానికి చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ వైటిసి ద్వారా నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులకు వివిధ రకాల వృత్తి నైపుణ్యాల శిక్షణలు ఉచిత వసతి సౌకర్యాలు కల్పించి అందించడానికి అనువుగా ఉండే భవనాలను గుర్తించాలని, భవనాలలో శిక్షణ తీసుకునే యువతీ యువకులకు అన్ని రకాల వసతి సౌకర్యాలు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రతి ఐటీడీఏకు 2300 యువతీ యువకులకు అప్పరేల్ మేడ్ అండ్ హోం ఫర్నిచర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ 400, బ్యూటీ మరియు వెల్నెస్ 250, అగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ 750, అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 250, టూరిజం మరియు హాస్పి టలిటి 400, నిమ్స్ ఎమ్మెస్ ఎం ఇ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ 250 మంది గిరిజన యువతి యువకులకు తప్పనిసరిగా నైపు ణ్యాల



శిక్షణ అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఏజెన్సీ మండలాలలోని గిరిజన గ్రామాలలో ఉన్న గిరిజన యువతి యువకులను సంబంధిత మండల అధికారులు అలాగే లోకల్ రిప్రజెంటేటివ్ పర్సన్లను ఎంపిక చేసుకొని నిరుద్యోగులైన యువతను గుర్తించి తప్పనిసరిగా శిక్షణలు అందించే విధంగా దానికి సంబంధించిన ప్రతిపాదనలతో పాటు వైటీసీలలో మైనర్ రిపేర్లకు సంబంధించిన వివరాలు కూడా సిద్ధం చేయాలని అన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని ఐటీడీఏ పరిధిలోని వైటీసీలలో తప్పనిసరిగా యువతీ యువకులకు స్థానిక ప్రజాప్రతినిధులచే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వైటీసీలు అందుబాటులో లేని చోట ప్రవేట్ భవనాలను గుర్తించి శిక్షణలు అందించేలా చూడాలని అన్నారు.
ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాలలో ఉన్న గిరిజన యువతి యువకులను ఉపాధి అవకాశాలు కల్పించడానికి సోషల్ మీడియా మరియు పత్రికా ప్రకటనల ద్వారా సమాచారం అందించడం జరిగిందని, అలాగే స్థానిక ఎంపీడీవోల ద్వారా ఉపాధి అవకాశాల ప్రకటనలు జారీ చేసి యువతీ యువకులను గుర్తించడం జరుగుతుందని, ప్రస్తుతం వై టి సి ఇల్లందు భద్రాచలంలో అందుబాటులో ఉన్నాయని ఖమ్మంలో ప్రైవేట్ భవనంలో శిక్షణ అందించడానికి ప్రతిపాదనలు పంపించడం



జరుగుతుందని, దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ పూర్తిస్థాయిలో సిద్ధం చేశామని, 220 మంది గిరిజన యువతి యువకులు సిద్ధంగా ఉన్నారని ఈ నెలలో తప్పనిసరిగా శిక్షణా కార్యక్రమాలు ప్రారంభిస్తామని అలాగే ఇంకా 360 మంది గిరిజన యువతి యువకులను గుర్తిస్తామని అన్నారు. ఈనెల 14 నుండి 18వ తేదీ వరకు వై టి సి ఇల్లందు, చర్ల ,దుమ్ముగూడెం గుండాల, టేకులపల్లి ఎంపీడీవో కార్యాలయాలలో ఓబులేషన్ క్యాంపులు ప్రారంభించి నైపుణ్యాల శిక్షణలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నా మని అలాగే ఈ నెల చివరి నాటికి వై టి సి భద్రాచలం, ఇల్లందులలో 12 బ్యాచులకు కలిపి 360 మందికి నైపుణ్యాల శిక్షణలో ప్రారంభిస్తామని అన్నారు. అలాగే గిరిజన గ్రామాలలోని గిరిజన మహిళలు కుట్టు శిక్షణా మరియు ఎంబ్రాయిడరింగ్ శిక్షణ తమ గ్రామాలలోనే బ్యాచుల వారీగా అందించాలని కోరుతున్నందున దానికి తప్పనిసరిగా అనుమతి ఇచ్చినచో శిక్షణ అందిస్తామని పిఓ తెలుపగా దానికి సంబంధించిన వివరాలు ప్రతిపాదనలలో పొందుపరిచి సమర్పించాలని డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వై టి సి ఇంచార్జ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు ఈరోజు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి తో సమావేశమయ్యారు

**షాద్ నగర్ మే 13:**ఈ సందర్భంగా బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు గారు తెలంగాణ మాజీ సైనిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరగా, గౌరవ ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించారు. దీనికి సంబంధించిన విధి విధానాలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. అలాగే ఇతర రాష్ట్రాలలో మాజీ సైనిక కార్పొరేషన్లు ఎలా పనిచేస్తున్నాయో, వాటి విధానాలు మరియు నమూనాలను సేకరించి త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేద్దామని సూచించారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చైర్మన్‌గా ఉన్న రాజ్య సైనిక బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు స్పందిస్తూ ఆ సమావేశాన్ని కూడా తప్పకుండా నిర్వహిస్తామని తెలిపారు.



గౌరవ గవర్నర్ చైర్మన్‌గా ఉన్న స్టేట్ మేనేజింగ్ కమిటీ ఏర్పాటు

సంబంధిత ఉత్తర్వులను త్వరగా జారీ చేయాలని బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు కోరగా, ప్రభుత్వం త్వరలోనే ఆ ఉత్తర్వులను విడుదల చేస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఇంకా మాజీ సైనికులకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే, పూర్తి స్థాయి ప్రతిపాదనలతో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శికి అందజేయాలని, వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మాజీ సైనికుల సంక్షేమం పట్ల తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని కూడా తెలిపారు. మాజీ సైనికుల కోసం సమయం కేటాయించి సానుకూలంగా స్పందించిన గౌరవ ముఖ్యమంత్రి కి సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శ్రీ అజిత్ రెడ్డి గారు, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి శ్రీనేష్ కుమార్ నోరి పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లలో వేగం పెంచాలి--రైతుల ప్రయోజనాలే పరమావధిగా యంత్రాంగం పనిచేయాలి:జిల్లా కలెక్టర్ అంకిత్

**టేకులపల్లి, మే 13 :**జిల్లాలో ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న రైతన్నలకు అండగా నిలవాలని, కొను గోలు కేంద్రాల వద్ద వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం టేకులపల్లి మం డలంలోని వివిధ కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి,క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా సమీక్షి ంచారు. గన్ని బ్యాగుల లభ్యత నుంచి రవాణా సౌకర్యాల వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్,యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. తొలుత టేకులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడ ఇప్పటికే రైతుల నుంచి సేకరించిన సుమారు 1,50,000 మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉండటాన్ని ఆయన గమనించారు. ఇంత భారీ మొత్తంలో నిల్వలు ఉండ టంపై ఆందోళన వ్యక్తం చేస్తూ,రవాణా ప్రక్రియలో జాప్యాన్ని నివారించాలని సూచించారు. ప్రస్తుతం ఈ నిల్వలను సూర్యాపేట జిల్లాలోని కోదాడ మార్కెట్ యార్డుకు తరలిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. దూరం మరియు సమయాన్ని పరిగణనలోకి తీసుకున్న కలెక్టర్,స్థానికంగానే ప్రత్యామ్నాయ నిల్వ కేంద్రాలను అన్వేషించాలని ఆదేశించారు. టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణను తాత్కాలికంగా మొక్కజొన్న నిల్వలకు ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. పెట్రాం చిలక గ్రామంలో అందుబాటులో ఉన్న రెండు భారీ గోదాములను(10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం)తక్షణమే వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు. దీనికి సంబంధించి అవసరమైన సాంకేతిక అనుమతులను గంటల వ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోవడానికి ప్రధాన కారణం రవాణా వాహనాల కొరత అని గుర్తించిన కలెక్టర్,రవాణా శాఖాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అదనపు లారీలను కాంట్రాక్టర్ల ద్వారా సమకూర్చుకోవాలని,అవసరమైతే ప్రైవేట్ వాహనాలను కూడా వినియోగించాలని సూచించారు. టేకులపల్లి కేంద్రంలో ప్రస్తుతం ఉన్న 148 మంది హమాలీలు నిరంతరాయంగా షిఫ్టుల వారీగా పనిచేసేలా చూడాలని,లోడింగ్ ప్రక్రియలో ఎక్కడా విరామం ఉండకూడదని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ బోడు





గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ సుమారు 6,000బ్యాగులు నిల్వ ఉన్నాయి. అక్కడ వేచి ఉన్న రైతులు తమ గోడును కలెక్టర్‌కు వెళ్లబోసుకున్నారు. "మూడు రోజులుగా ట్రాక్టర్లతో ఇక్కడే పడిగాపులు కాస్తున్నాం,తూకం వేయడంలో జాప్యం జరుగుతోంది"అని రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రైతుల సమస్యలపై తక్షణమే స్పందించిన కలెక్టర్"రైతు ట్రాక్టరుతో కేంద్రానికి వచ్చిన కొన్ని గంటల్లోనే తూకం పూర్తి కావాలి. బోడు కేంద్రంలోని నిల్వలను తక్షణమే కొత్తగూడెం మార్కెట్ యార్డుకు తరలించండి. ఏ రైతు కూడా తన పంటను కాపాడుకోవడానికి రాత్రిపూట కొనుగోలు కేంద్రాల వద్ద నిద్రపోయే పరిస్థితి రాకూడదు."కలెక్టర్ అంకిత్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పౌరసరఫరాల శాఖ ద్వారా తగినన్ని గన్ని బ్యాగులను ప్రతి కేంద్రానికి ముందుగానే చేరవేయాలి. బ్యాగులు లేవనే కారణంతో కొనుగోళ్లు ఆపకూడదు, ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తూనే,రైతులకు అవగాహన కల్పించాలి. తూర్పారబట్టే యంత్రాలను అందుబాటులో ఉంచాలి. తూకంలో ఎలాంటి మోసాలకు తావులేకుండా సివిల్ సప్లై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. ఎండ తీవ్రత దృష్ట్యా రైతులకు చలువ పందిళ్లు,తాగునీరు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లను కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలి,ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా సాగాలి. మొక్కజొన్న కొనుగోలు అనేది కేవలం ఒక శాఖకు సంబంధించిన అంశం కాదని,ఇది వ్యవసాయ ,మార్కెటింగ్,రెవెన్యూ,సహకార మరియు రవాణా శాఖల ఉమ్మడి బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. అధికారులు ఏసీ గదులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని హెచ్చరించారు. రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు పంటను అమ్ముకోవద్దని,ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు,మార్కెటింగ్ అధికారి నరేందర్,మండల తహశీల్దార్,ఎంపీడీవో,పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు మరియు ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు:ఎస్సై ఆలకుంట రాజేందర్



**:టేకులపల్లి,మే 13 :**పశువుల అక్రమ రవాణా మరియు అక్రమ వధకు పాల్పడే వారిపై చట్టపరంగా అత్యంత కఠిన మైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ హెచ్చరించారు. బుధవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా పశువుల రవాణాకు ప్రయత్నించిన ఐదుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ,పశువుల రక్షణ కోసం అమలులో ఉన్న చట్టాలను గుర్తు చేశారు. పశువుల అక్రమ రవాణా చేయడం'జంతు హింస నిరోధక చట్టం-1960 మరియు'తెలంగాణ పశువుల వధ నిరోధక చట్టం'ప్రకారం శిక్షార్హమైన నేరమని పేర్కొన్నారు. రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని,ఎటువంటి అనుమతులు లేకుండా పశువుల అక్రమ రవాణా చేయడాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని తెలిపారు. పశువుల అక్రమ వధకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గౌరవ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎక్కడైనా పశువుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు అనుమానం వస్తే,ప్రజలు వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించి పశువుల రవాణా చేసే వాహనాలను సీజ్ చేయడంతో పాటు,యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

# కిషోరి వికాసం సమ్మర్ క్యాంప్‌లో ఆరోగ్య అవగాహన



**తుగ్గలి మే 13 :-**తుగ్గలి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ -2 కిషోరీ బాలిక వికాస్ బాలికలకు వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ కిషోరీ బాలిక వికాస్ ప్రధాన ఉద్దేశం స్వయం అవగాహన తనను తాను తెలుసుకోవడం అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ శిక్షణ కార్యక్రమంలో కిశోర బాలికలు మరియు బాలలకు జీవన నైపుణ్యం మరియు విద్య యొక్క ప్రాధాన్యతను అసలు జీవన నైపుణ్యాలు ఎందుకు అవసరం తనను తాను తెలుసుకోవడం వలన ఆరోగ్యంగా మరియు సురక్షితంగా ఉంచుకునేందుకు ఇతరులతో మంచిగా మెలగడానికి మంచి నిర్ణయాలు తీసుకునేందుకు తమ సమస్యలను సులభంగా పరిష్కరించేందుకు బుధవారం రోజున అవగాహన కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలపడం జరిగింది ఈ కార్యక్రమములో డీసీపీయూ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల,అంగనవాడి టీచర్లు ఎం, హార్న్ జ్యోతి, డి, రామాంజిని, ఎస్, జయలక్ష్మి, టీ, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.





**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జి. ఉపేందర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపిసి, సీఈసీ, ఏసీఈ, గ్రూపులలో ఈనెల 13 నుంచి మే 25 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి ఎలాంటి రుసుములేదు ఉచితం. పదవ తరగతి పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు :**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు వంటి ప్రాంతాలలో అందుబాటులో ఉన్న కార్పొరేట్ స్థాయి లాంటి నాణ్యమైన వైద్య సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని రామకృష్ణ థియేటర్ ఎదురుగా మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను బుధవారం స్థానిక హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మహేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ కేంద్రంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,తొర్రూరు డివిజన్ చుట్టూ పరిసరాల ప్రాంత ప్రజలు సుధీర ప్రాంతాలకు వెళ్లకుండా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అందుబాటులో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు,వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా ఈ హాస్పిటల్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,జక్కా మహబూబ్ రెడ్డి, వెంకన్న యాదవ్, మహేష్ యాదవ్, కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు :**మహబూబాబాద్ జిల్లా తొర్రురు పట్టణంలోని బీఆర్ గార్డెన్ లో బుధవారం నిర్వహించిన తొర్రూరు మాజీ సర్పంచ్ లు,మున్సిపల్ 6వ కౌన్సిలర్ పెదగాని కళావతి సోమయ్య కుమార్తె కళ్యాణి- సందీప్ ల వివాహ మహోత్సవ వేడుకలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో,ఐశ్వర్యసంపదలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో సాన్నిహిత్యంగా ముచ్చటిస్తూ, ఈ శుభకార్యం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, గంజి విజయపాల్ రెడ్డి,పింగిలి ఉష, అనిత బాపురెడ్డి, దొంగరి రేవతి శంకర్,వెంకన్న యాదవ్,రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# ఫేక్ న్యూస్‌పై నిప్పులు చెరిగిన ప్రీతి జింటా

ఐపీఎల్ 2026 సీజన్ క్లైమాక్స్‌కు చేరువవుతున్న వేళ మైదానంలో ఆట కంటే బయట జరుగుతున్న ప్రచారమే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా పంజాబ్ కింగ్స్ జట్టులో విభేదాలు ఉన్నాయని, ప్లేయర్ల మధ్య సమన్వయం లోపించిందంటూ వస్తున్న వార్తలపై ఆ జట్టు సహ యజమాని, బాలీవుడ్ నటి ప్రీతి జింటా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియాలో తన జట్టు పరువు తీసేలా అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని ఆమె గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఈ ఏడాది ఐపీఎల్ టోర్నీని పంజాబ్ కింగ్స్ అద్భుతంగా ప్రారంభించింది. వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచిన ఈ జట్టు, గత నాలుగు మ్యాచ్‌ల్లో వరుస ఓటములను చవిచూసింది. దీంతో ఒక్కసారిగా సమీకరణాలు మారిపోయాయి. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్‌ల్లో 6 విజయాలతో నాలుగో స్థానంలో ఉన్నప్పటికీ, తదుపరి మ్యాచ్‌లు ఆ జట్టుకు చావో రేవో లాంటివి. ఈ క్లిష్ట సమయంలో జట్టులో క్రమశిక్షణ లేదని, వ్యూహాలు ఫలించడం లేదని సోషల్ మీడియాలో విమర్శలు మొదలయ్యాయి.తన జట్టుపై వస్తున్న ట్రోల్స్, రూమర్లపై ప్రీతి జింటా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. “గేమ్ గురించి చర్చలు చేయడం, విమర్శించడం సహజమే. కానీ ఉద్దేశపూర్వకంగా మా ఆటగాళ్ల పరువుకు భంగం కలిగించేలా కథనాలు సృష్టించడం కరెక్ట్ కాదు. బాధ్యతాయుతమైన మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను వ్యాప్తి చేయవద్దని కోరుతున్నాను” అంటూ ఆమె అసహనం వ్యక్తం చేశారు. కేవలం పాపులారిటీ కోసం జట్టు ప్రతిష్టను దెబ్బతీయడం సరికాదని ఆమె హితవు పలికారు. కేవలం ప్రీతి జింటా మాత్రమే కాకుండా, పంజాబ్ కింగ్స్ మేనేజ్మెంట్ కూడా ఈ విషయంపై ఘాటుగా స్పందించింది. సరదా సంభాషణలు, అభిప్రాయాలను తాము గౌరవిస్తామని, కానీ చౌకబారు పబ్లిసిటీ కోసం అబద్ధాలు చెబితే ఊరుకోమని స్పష్టం చేసింది. ఆటగాళ్ల మధ్య గొడవలు ఉన్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని ఫ్రాంచైజీ తేల్చి చెప్పింది. అన్ని వివాదాలను పక్కన పెట్టి ఇప్పుడు పంజాబ్ జట్టు ధర్మశాల వేదికగా గురువారం ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ పంజాబ్ కింగ్స్‌కు అత్యంత కీలకం. ఇందులో గెలిస్తేనే ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంటాయి. ఒకవేళ ఓడిపోతే మాత్రం టోర్నీ నుంచి నిష్క్రమించే ప్రమాదం ఉంది. మరి ఈ ఒత్తిడిని తట్టుకుని పంజాబ్ ప్లేయర్లు ఎలా రాణిస్తారో చూడాలి.

# సన్ రైజర్స్ బ్యాటింగ్ వైఫల్యం

ఐపీఎల్ 2026 సీజన్ లో మాజీ చాంపియన్ సన్ రైజర్స్ హైదరాబాద్ ఘోర పరాజయం పాలైంది. మంగళవారం గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో 82 పరుగులతో ఓడిపోయింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 168 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ సూపర్బ్ ఫిఫ్టీ (44 బంతుల్లో 61, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ప్రఫుల్ హింగే, షకీబ్ హుస్సేన్ లకు తలో రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ లో సన్ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. కేవలం 14.5 ఓవర్లలో 86 పరుగులకు ఆలౌటయ్యారు. పాట్ కమిన్స్ కెప్టెన్ ఇన్నింగ్స్ (19) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో కగిసో రబాడ, జేసన్ హోల్డర్ కు తలో మూడు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఎనిమిదో విజయంతో గుజరాత్ టాప్ ప్లేస్ ను దక్కించుకుంది. ఇక బుధవారం జరిగే మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలేంజర్స్ బెంగళూరు తలపడనుంది. స్లో వికెట్ పై ఓ మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన సన్ రైజర్స్ కు శుభారంభం




దక్కలేదు. తొలి ఓవర్ వేసిన మహ్మద్ సిరాజ్ వణికించాడు. అతని బౌలింగ్ లో ఆడేందుకు తంటాలు పడిన ఓపెనర్ ట్రావిస్ హెడ్, ఆఖరికి నాలుగో బంతికి డకౌటయ్యాడు. ఆ తర్వాత ఆ ఓవర్ ను మెయిడిన్ చేసిన సిరాజ్.. శుభారంభం అందించాడు. అయితే రెండో ఓవర్ వేసిన రబాడ, సన్ కు పెద్ద షాకిచ్చాడు. సూపర్ ఫామ్ లో ఉన్న అభిషేక్ శర్మ (6)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. నిజానికి కాస్త రూమ్ తీసుకుని ఆడదామని అభిషేక్ ట్రై చేయగా, అతడిని ఫాలో చేస్తూ, వేసిన బంతి, అభిషేక్ బ్యాట్ ను తాకి, నేరుగా వికెట్లను గిరాటేసింది. ఆ తర్వాత వరుస ఓవర్లలో ఇషాన్ కిషన్ (11), స్మరణ్ రవిచంద్రన్ (9) ను ఔట్ చేసి పెద్ద షాకిచ్చాడు. దీంతో ఇక్కడే ఫలితం దాదాపుగా తేలిపోయింది. ఇక పవర్ ప్లేలో కేవలం 34 పరుగులే చేసిన సన్.. టార్గెట్ ఛేదిస్తున్నట్లు ఎప్పుడూ అనిపించలేదు. క్రీజులో డేంజరస్ గా గడిపి, కొన్ని బౌండరీలు కొట్టిన సలీల్ ఆరోరా (16)ను తన తొలి ఓవర్లోనే ప్రసిధ్ కృష్ణ ఔట్ చేశాడు. ఇక తర్వాతి ఓవర్లోనే ఆదుకుంటాడనుకున్న హెన్రిచ్ క్లాసెన్ (14)ను హోల్డర్ పెవిలియన్ కు పంపడంతో సన్ కథ దాదాపుగా ముగిసి పోయింది. బ్యాటింగ్ ఆర్డర్లో చాలా వెనుకగా వచ్చిన తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి (2) కూడా విఫలమయ్యాడు. ఆఖర్లో కమిన్స్ రెండు సిక్సర్లు, ఒక ఫోర్ బాదడంతో స్కోరు ఆ మాత్రమైన వచ్చింది. తను వెనుదిరిగాక ఆరెంజ్ ఆర్మీ పరాజయం ఖాయమైపోయింది. 3 వికెట్లు తీసిన రబాడకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక 16 పాయింట్లు సాధించిన గుజరాత్ దాదాపుగా ప్లే ఆఫ్ బెర్త్ దక్కించుకున్నట్లేనని తెలుస్తోంది.

# అగ్రస్థానానికి చేరుకున్న రబడ

ఐపీఎల్ 2026 సీజన్‌లో సౌతాఫ్రికా స్పీడ్‌స్టర్ కగిసో రబడ తన ప్రతాపాన్ని కొనసాగిస్తున్నాడు. అహ్మదాబాద్ వేదికగా మంగళవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో రబడ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ఈ మ్యాచ్‌లో తన కోటా 4 ఓవర్లలో కేవలం 28 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా కొత్త బంతితో రబడ వేసిన స్పెల్ ఈ సీజన్‌లోనే అత్యంత ప్రమాదకరమైనదిగా నిలిచింది. పవర్‌ప్లేలోనే అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, స్మరణ్ రవిచంద్రన్ వంటి కీలక బ్యాటర్లను పెవిలియన్ పంపి హైదరాబాద్ టీమ్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఈ అదిరిపోయే ప్రదర్శనతో రబడ ఐపీఎల్ చరిత్రలో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఈ సీజన్ పవర్‌ప్లే ఓవర్లలో రబడ ఇప్పటివరకు మొత్తం 16 వికెట్లు సాధించాడు. తద్వారా ఒకే ఐపీఎల్ సీజన్ పవర్‌ప్లేలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మిచెల్ జాన్సన్ (2013), ట్రెంట్ బౌల్ట్ (2020) రికార్డులను సమం చేశాడు. ప్రస్తుతం రబడ కంటే ముందు కేవలం మహమ్మద్ షమీ మాత్రమే ఉన్నాడు. షమీ 2023 సీజన్‌లో పవర్‌ప్లేలో 17 వికెట్లు పడగొట్టి టాప్‌లో ఉన్నాడు. రబడ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే ఈ రికార్డును బ్రేక్ చేయడం పెద్ద కష్టమేమీ



కాదనిపిస్తోంది. ప్రస్తుత 2026 సీజన్ పవర్‌ప్లే వికెట్ల చార్ట్‌లో కూడా రబడ అందరికంటే చాలా ముందున్నా డు. రబడ 16 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా, భువనేశ్వర్ కుమార్ 12 వికెట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. జోఫ్రా ఆర్చర్, మహమ్మద్ సిరాజ్ చెరో 9 వికెట్లతో తర్వాత స్థానాల్లో ఉన్నారు. రబడ ఎకానమీ కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ, వికెట్లు తీయడంలో మాత్రం తనదైన మార్క్ చూపిస్తున్నాడు. వికెట్లు తీయడం వల్ల ప్రత్యర్థి టీమ్ రన్ రేట్‌ను కంట్రోల్ చేయడంలో రబడ సక్సెస్ అవుతున్నాడు. ఈ మ్యాచ్‌లో రబడ దెబ్బకు సన్‌రైజర్స్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోవడానికి చాలా ఇబ్బంది పడ్డారు. పవర్‌ప్లే ముగిసేసరికి హైదరాబాద్ స్కోరు కేవలం 34/4 మాత్రమే. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్‌కు ఇది రెండో అత్యల్ప పవర్‌ప్లే స్కోరు కావడం గమనార్హం. అలాగే పవర్‌ప్లేలోనే 4 వికెట్లు కోల్పోవడం హైదరాబాద్ టీమ్‌కు ఈ సీజన్‌లో ఇదే మొదటిసారి. అంతకుముం దు గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్ హాఫ్ సెంచరీలతో రాణించి తమ జట్టుకు 168 పరుగుల గౌరవప్రదమైన స్కోరు అందించారు. ఆ తర్వాత టార్గెట్ ఛేజింగ్‌లో సన్‌రైజర్స్ సెటిల్ అవ్వకుండా రబడ ఆరంభం నుండే ఒత్తిడి పెంచాడు. ముందుగా అభిషేక్ శర్మను ఎక్స్‌ట్రా పేస్ ఇంకా బౌన్స్‌తో అవుట్ చేసిన రబడ, ఆ వెంటనే ఇషాన్ కిషన్‌ను తన ట్రాప్‌లో పడేసాడు. తన స్పెల్ మధ్యలో స్మరణ్ రవిచంద్రన్‌ను కూడా అవుట్ చేసి హైదరాబాద్ అగ్రెసివ్ బ్యాటింగ్ లైనప్‌ను కకావికలం చేసాడు. ఈ సీజన్ అంతటా రబడ తన రా పేస్, అక్యురేట్ లెంగ్త్ తో బ్యాటర్లను భయపెడుతున్నాడు. పిచ్ ఎలాంటిదైనా సరే తన బౌలింగ్‌తో వికెట్లు రాబట్ట డం రబడకు వెన్నతో పెట్టిన విద్య. గుజరాత్ టైటాన్స్ దగ్గర ఐపీఎల్‌లోనే అత్యంత పవర్‌ఫుల్ పేస్ అటాక్ ఎందుకు ఉందో రబడ మరోసారి నిరూపించాడు.



# ప్యాట్ కమిన్స్‌పై బీసీసీఐ వేటు..

ఐపీఎల్ 2026లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘోర ఓటమి చవిచూసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ పోరులో జట్టు ప్రదర్శనపై విమర్శలు వస్తుండగానే, కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌పై బీసీసీఐ భారీ జరిమానా విధించింది. స్లో ఓవర్ రేట్ కారణంగా కమిన్స్ ఈ శిక్షకు గురయ్యారు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం.. స్లో ఓవర్ రేట్ తప్పిదానికి పాల్పడినందుకు కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు రూ.12 లక్షల జరిమానా విధిస్తున్నట్లు బీసీసీఐ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ సీజన్‌లో హైదరాబాద్ జట్టుకు ఇది మొదటి తప్పిదం కావడంతో కేవలం జరిమానాతో సరిపెట్టారు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ఒక కెప్టెన్ పదే పదే ఈ తప్పిదాన్ని పునరావృతం చేస్తే కఠిన చర్యలు ఉంటాయి. జరిమానా మొత్తం రూ.25 లక్షలు దాటితే కెప్టెన్‌కు ఒక డీమెరిట్ పాయింట్ ఇస్తారు. అయితే 2025 సీజన్ నుంచి వచ్చిన మార్పుల ప్రకారం.. ఓవర్ రేట్ తప్పిదాల వల్ల నేరుగా నిషేధం విధించరు. ఒకవేళ ఒక సీజన్‌లో 5 డీమెరిట్ పాయింట్లు వస్తేనే సదరు కెప్టెన్ లేదా ఆటగాడిపై ఒక మ్యాచ్ నిషేధం పడే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం కమిన్స్ కేవలం ఒకసారే ఈ తప్పిదం చేశారు కాబట్టి ఆయన ఆడేందుకు ఎలాంటి అడ్డంకులు లేవు.కావ్య మారన్ నేతృత్వంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతం 12 మ్యాచ్‌లలో 14 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడవ స్థానంలో ఉంది. గుజరాత్ చేతిలో 82 పరుగుల తేడాతో ఓడిపోవడం జట్టు నెట్ రన్ రేట్‌పై ప్రభావం చూపింది. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న సన్‌రైజర్స్‌కు ఇప్పుడు కెప్టెన్‌పై జరిమానా పడటం మానసికంగా కొంత ఇబ్బంది కలిగించే విషయమే. ఇదే సీజన్‌లో శ్రేయాస్ అయ్యర్ ఇప్పటికే రెండుసార్లు జరిమానా కట్టి రూ.36 లక్షలు చెల్లించడం గమనార్హం. రూ. 14 కోట్లకు రిటైన్ చేసుకున్న ప్యాట్ కమిన్స్, తదుపరి మ్యాచ్‌లలో జట్టును సమయానికి ఓవర్లు వేయించేలా నడిపించాల్సి ఉంటుంది. రాబోయే మ్యాచ్‌లలో మళ్ళీ ఈ పొరపాటు జరిగితే జరిమానా పెరగడమే కాకుండా డీమెరిట్ పాయింట్లు వచ్చే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఓటమితో డీలా పడ్డ కావ్య మారన్ సేన, ఈ నిబంధనల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# అర్ధరాత్రి 1:30కు హార్దిక్ ప్రాక్టీస్

ఈ ఐపీఎల్ సీజన్ ముంబై ఇండియన్స్ ఏ మాత్రం కలిసిరాలేదు. వరుస మ్యాచ్ లల్లో ఓటమి పాలైన ఈ మోస్ట్ సక్సెస్ ఫుల్ టీమ్.. ఇప్పటికే ప్లేఆఫ్స్ నుంచి అవుట్ అయింది. దానికి తోడు కేప్టెన్ హార్దిక్ పాండ్యా వివాదాల్లో చిక్కుకున్నాడు. నడుం నొప్పి, జట్టు యాజమాన్యంతో విభేదాలు, కెప్టెన్సీ విషయంలో విమర్శలు.. ఇలా ముప్పేట దాడిని ఎదుర్కొంటోన్నాడు.నడుం నొప్పితో ఐపీఎల్ లో మిగిలిన మ్యాచ్ లకు దూరం అవొచ్చునే వార్తలకు తాజాగా చెక్ పెట్టాడు హార్దిక్ పాండ్యా. తన తాజా వీడియోతో వాటన్నింటికీ ఫుల్ స్టాప్ పెట్టాడు. ధర్మశాల వేదికగా గురువారం పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు ముందు.. తాను పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నాని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోన్నాడు. ముంబైలో అర్ధరాత్రి 1:30 గంటలకు నెట్ సెషన్స్ లో కనిపించాడు హార్దిక్. బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. తనదైన శైలిలో భారీ షాట్లు ఆడాడు. ముంబై ఇండియన్స్ ఆడిన చివరి రెండు మ్యాచ్‌లకు హార్దిక్ పాండ్యా నడుము నొప్పి కారణంగా దూరమయ్యాడు.

# వైభవ్ సూర్యవంశీకి ఏబీ డివిలియర్స్ ఛాలెంజ్!




భారత క్రికెట్లో ప్రస్తుతం సెన్సేషన్‌గా మారిన 15 ఏళ్ల యువ కెరటం వైభవ్ సూర్యవంశీ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున అరంగేట్రం చేసినప్పటి నుంచి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాల మధ్య కూడా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అద్భుతమైన హిట్టింగ్ సామర్థ్యం ఉన్న వైభవ్ ప్రతిభను మైఖేల్ వాన్, అలిస్టర్ కుక్ వంటి మాజీలు కొనియాడారు. త్వరలోనే వైభవ్ భారత సీనియర్ జట్టులోకి వస్తాడని అంతా భావిస్తున్నారు.అయితే ఆర్సీబీ లెజెండ్ ఏబీ డివిలియర్స్ మాత్రం వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తుపై భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. స్టువర్ట్ బ్రాడ్, జోస్ బట్లర్ నిర్వహించిన ‘ఫర్ ది లవ్ ఆఫ్ క్రికెట్’ పాడ్‌కాస్ట్‌లో ఏబీ డివిలియర్స్ మాట్లాడుతూ.. వైభవ్ సూర్యవంశీ కెరీర్ సుదీర్ఘంగా సాగాలంటే అతను కేవలం టీ20లకు మాత్రమే పరిమితం కాకూడదని సూచించారు. “వైభవ్‌లో అద్భుతమైన ప్రతిభ ఉంది, కానీ అతను ఎక్కువ కాలం రాణించగలడా అనే దానిపై నాకు అనుమానం ఉంది” అని ఏబీ డివిలియర్స్ స్పష్టం చేశాడు.ఏబీడీ దృష్టిలో టీ20 క్రికెట్, టెస్ట్ క్రికెట్ మధ్య చాలా తేడా ఉంటుంది. వైభవ్ సూర్యవంశీ తనను తాను కేవలం టీ20 స్పెషలిస్ట్‌గా మార్చుకుంటే అతని కెరీర్ విజయవంతంగా సాగుతుందని.. కానీ వన్డేలు, టెస్టుల్లోకి అడుగుపెడితే మాత్రం కఠినమైన సవాళ్లు ఎదురవుతాయని హెచ్చరించాడు. టెస్ట్ క్రికెట్‌లో మానసిక, శారీరక దృఢత్వం చాలా అవసరమని.. అక్కడ ఎదురయ్యే అడ్డంకులను అధిగమించడం అంత సులభం కాదని ఆయన అభిప్రాయపడ్డాడు. “వైభవ్ సూర్యవంశీకి అన్ని రకాల షాట్లు ఆడే సత్తా ఉంది, కానీ టెస్ట్ క్రికెట్ ఆడేటప్పుడు అతను తనలోని కొత్త కోణాన్ని కనుగొనాల్సి ఉంటుంది. అది ఒక గంభీరమైన ప్రయాణం లాంటిది. అతను ఆ సవాళ్లను దాటుకుని తన దేశం తరపున టెస్టులు ఆడాలని నేను కోరుకుంటున్నాను” అని డివిలియర్స్ ముగించాడు. మరి ఈ 15 ఏళ్ల వండర్ కిడ్,

### ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ కు

# నట్టికుమార్ రాజీనామా..

### కౌన్సిల్ తీరుపై విమర్శలు



తెలంగాణ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ పదవికి నిర్మాత నట్టి కుమార్ రాజీనామా చేశారు. కేవలం పదవిని వదులుకోవడమే కాకుండా, కౌన్సిల్ పనితీరులోని లోపాలను ఎత్తిచూపుతూ లేఖ రాశారు. నట్టి కుమార్ తన రాజీనామా లేఖలో కౌన్సిల్ నిర్వహణపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య ఉండాల్సిన పర్సంటేజీ విధానం అమలులో కౌన్సిల్ పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల చిన్న, మధ్యతరగతి నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారని, ఎగ్జిబిటర్ల ఆధిపత్యం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కౌన్సిల్ నిర్ణయాల్లో పారదర్శకత లేదని, కార్యవర్గ సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం లేదని... ఆడిటింగ్, ఆర్థిక నిర్వహణలో జవాబుదారీతనం లోపించిందని నట్టి కుమార్ లేఖలో వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కూడా తాను ఏమీ చేయలేనప్పుడు ఆ పదవిలో కొనసాగడం అర్థరహితమని ఆయన పేర్కొన్నారు. తన రాజీనామా తర్వాతైనా సభ్యులందరూ మేల్కొని, సంస్థను పారదర్శకంగా నడిపించాలని ఆయన కోరారు.


## అవతార్-3... ఓటీటీ స్ట్రీమింగ్ కు రెడీ!



జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన అవతార్-3 ఫైర్ అండ్ యాష్ గత ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమా త్వరలో అంతర్జాతీయ ఓటీటీలోకి రానుంది. డిస్నీప్లస్ వేదికగా జూన్ 24వ తేదీన ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుందని వెల్లడిస్తూ, నిర్మాణ సంస్థ పోస్టర్‌ను విడుదల చేసింది.అవతార్-3 చిత్రం థియేటర్లలో మంచి వసూళ్లను రాబట్టింది. వాస్తవానికి ఈ చిత్రం ఇప్పటికే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో రెంటల్ ప్రాతిపదికన అందుబాటులో ఉంది.

జూన్ 24వ తేదీ నుంచి సబ్‌స్క్రిప్షన్ ఉన్న వినియోగదారులకు ఎలాంటి అదనపు రుసుము చెల్లించాల్సిన అవసరం లేకుండా సినిమాను వీక్షించవచ్చు.

అవతార్-3 భారతదేశంలో జూన్ 24వ తేదీనే జియో హాట్‌స్టార్‌లో అందుబాటులోకి రానుందని తెలుస్తోంది. తెలుగు, హిందీ, తమిళం తదితర భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. భారతదేశంలో ఈ సినిమా ఓటీటీ విడుదలపై ప్రకటన రావాల్సి ఉంది.



### నోరా కిల్లింగ్ లుక్

## : కాసులు, నాణేలతో ఒళ్లంతా సింగారం

గ్లోబల్ డాన్సింగ్ సెన్సేషన్ నోరా ఫతేహి తన సరికొత్త ఫోటోషూట్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. "నీ ఒళ్లు బంగారం కాను..!" అనేలా మెరిసిపోతున్న ఆ దివ్యమైన రూపం అభిమానుల కళ్లను తిప్పుకోనివ్వడం లేదు. భారతీయ సంప్రదాయ ఆభరణాలు... ఉత్తర ఆఫ్రికా సంస్కృతుల అరుదైన కలయికతో రూపొందించిన ఈ లుక్ నోరా కెరీర్‌లోనే అత్యంత ప్రయోగాత్మకమైన.. అందమైన ఫోటోషూట్‌లలో ఒకటిగా నిలుస్తోంది. ఈ ఫోటోషూట్ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం ఒక -జల దేవత- రూపానికి ప్రాణం పోయడం. ఇందులో భాగంగా నోరా శరీరం నిండా బంగారు కాసులు, నాణేలతో కూడిన ఆభరణాల దుస్తులను డిజైన్ చేయించడం ఆసక్తిని కలిగించింది. ఈ గోల్డ్ జ్యువెలరీ ఈ బ్యూటీకి ఒక రాజసం ఉట్టిపడే భారతీయ సౌందర్యాన్ని అందించింది. నోరా నిజంగా ఒక దేవతలా వెలిగిపోతోంది. కేవలం భారతీయతకే పరిమితం కాకుండా.. ఈ లుక్‌లో నోరా తన మూలాలను కూడా ప్రతిబింబించింది. మొరాకోకు చెందిన -అమాజిగ్ బెర్బర్- సంస్కృతికి చెందిన బాడీ టాటూలను ఇందులో జోడించారు. ఈ టాటూలు, బంగారు ఆభరణాల కలయిక భారత్ - మొరాకో అనే రెండు భిన్నమైన ప్రపంచాల అద్భుతమైన సమ్మేళనంలా కనిపిస్తోంది. ఈ -ఫ్యూషన్- స్టైల్ నోరా ఫ్యాషన్ సెన్స్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. నోరా ఫతేహి తన ఫిట్‌నెస్ - గ్రేస్‌తో ఈ లుక్‌కు పూర్తి న్యాయం చేసింది. కేవలం డ్యాన్స్‌లోనే కాదు.. ఫ్యాషన్ ప్రయోగాల్లోను తనే -క్వీన్- అని చాటుకుంది. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు వైరల్ అవుతుండటంతో.. నెటిజన్లు నోరా అందానికి .. ఆ వినూత్న ఆలోచనకు ఫిదా అయిపోతున్నారు.





## స్టైల్‌లో తగ్గేదేలే..

### జెన్-జీ ఫ్యాషన్‌తో మెస్మరైజ్ చేస్తున్న మెగాస్టార్..

### బాస్ సరికొత్త లుక్ వైరల్!

త్వరలో బాబీ కొల్లి దర్శకత్వంలో కొత్త సినిమా షూటింగ్ ప్రారంభం మెగాస్టార్ చిరంజీవి వయసును వెనక్కి నెడుతూ సరికొత్త లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. గతంలో కంటే మరింత స్లిమ్‌గా, ఎంతో ఉత్సాహంగా కనిపిస్తున్న ఆయన తాజా ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కఠినమైన క్రమశిక్షణ, నిరంతర శ్రమతో ఆయన తన ఫిట్‌నెస్‌ను ఎలా కాపాడుకుంటున్నారో ఈ లుక్ స్పష్టం చేస్తోంది. వ్యక్తిగతంగానూ ఆయనలోని ఆకర్షణ ఏమాత్రం తగ్గలేదని, యంగ్ లుక్‌తో అభిమానులను ఫిదా చేస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.ప్రస్తుత తరం ఫ్యాషన్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా, జెన్-జీ ప్రేరణతో కూడిన ట్రెండీ దుస్తులను చిరంజీవి అలవోకగా ధరిస్తున్నారు. ఆయన స్టైల్ ఎప్పటికీ ప్రత్యేకమేనని నిరూపిస్తున్నారు. సమకాలీన డ్రెస్సింగ్ అయినా, మోడరన్ ఎస్తటిక్స్ అయినా.. ప్రతి లుక్‌ను 'బాస్' మాత్రమే క్యారీ చేయగల ప్రత్యేకమైన స్వాగ్‌తో ప్రదర్శిస్తున్నారు.ఒకవైపు తన లుక్‌తో వార్తల్లో నిలుస్తూనే, మరోవైపు తన తదుపరి సినిమా కోసం ఆయన సిద్ధమవుతున్నారు. త్వరలోనే దర్శకుడు బాబీ కొల్లితో చేయబోతున్న కొత్త సినిమా షూటింగ్‌లో చిరంజీవి పాల్గొననున్నారు. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది.

# సిల్వర్ గౌనులో దేవకన్యలా ఊర్వశి రౌతేలా..

### కేన్స్‌లో మరోసారి తన మార్క్ చూపిన బ్యూటీ!



ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 79వ ఎడిషన్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఫ్రాన్స్‌లోని ఫ్రెంచ్ రివేరాలో మే 12 నుంచి 23 వరకు జరిగే ఈ వేడుకకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ, ఫ్యాషన్ ప్రముఖులు హాజరయ్యారు. అలియా భట్, డెమీ మూర్ వంటి తారలు ప్రారంభోత్సవంలో తమ స్టైల్‌తో ఆకట్టుకోగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా తనదైన ప్రత్యేకమైన డ్రెస్సింగ్ స్టైల్‌తో రెడ్ కార్పెట్‌పై ప్రధాన ఆకర్షణగా నిలిచారు.

ప్రారంభోత్సవం కోసం ఊర్వశి వియత్నాంకు చెందిన ఫ్యాషన్ లేబుల్ 'జోలీపోలీ' డిజైన్ చేసిన కస్టమ్ కౌచర్ గౌనును ఎంచుకున్నారు. లావెండర్ రంగు బేస్‌పై భారీ సిల్వర్ అలంకరణతో ఉన్న ఈ గౌను చూడగానే కట్టిపడేసింది. క్రిస్టల్స్, సీక్విన్స్, పూసలు, రాళ్ల వర్క్‌తో గౌను మొత్తం కేన్స్ లైట్ల వెలుగులో తళతళా మెరిసింది. మత్స్యకన్య ఆకారాన్ని పోలి ఉన్న ఈ గౌను ఆమె అందాన్ని రెట్టింపు చేసింది.

ఈ డ్రెస్ ప్రత్యేకతల్లో కార్సెట్ తరహాలో ఉన్న బాడీస్ ఒకటి. గౌనుపై శిల్పం చెక్కినట్టుగా వెండి ఎంబ్రాయిడరీతో సున్నితమైన డిజైన్లు ఉన్నాయి. స్వీట్‌హార్ట్ నెక్లైన్‌తో పాటు భుజాల వద్ద ఉన్న అలంకరణలు డ్రెస్‌కు మరింత ఆకర్షణను తెచ్చిపెట్టాయి. పొడవైన కేప్ స్లీవ్స్, వాటికి వేలాడుతున్న క్రిస్టల్ టాసెల్స్... వెండి రెక్కలు తొడుక్కున్నట్టుగా ఆకర్షించాయి.

"ఐసీ సిల్వర్" థీమ్‌కు తగ్గట్టుగానే ఊర్వశి ఆభరణాలను ధరించారు. స్టేట్‌మెంట్ చోకర్ నెక్లెస్, దానికి సరిపోయే చెవిపోగులు, బ్రేస్‌లెట్‌తో పాటు జుట్టు ముడి మధ్యలో పక్షి ఆకారంలో ఉన్న మాంగ్ టిక్కా తరహా తల ఆభరణం అందరి దృష్టినీ ఆకర్షించింది. గౌను మొత్తం ఒకే రంగులో ఉన్నప్పటికీ, ఆమె చేతిలో పట్టుకున్న రంగురంగుల రాళ్లు, అద్దాలతో పొదిగిన బాక్స్ క్లచ్ ప్రత్యేకంగా నిలిచింది. ఇక పూర్తి గ్లామ్ మేకప్‌తో ఊర్వశి మరింత ప్రకాశవంతంగా కనిపించారు. సిల్వర్ షిమ్మర్ ఐస్, నిగనిగలాడే పెదవులు, ముఖానికి ఫ్రేమ్‌లా ఉన్న హెయిర్‌స్టైల్‌తో తన లుక్‌ను పూర్తి చేశారు.

# ఈ నెల 23న భోపాల్ లో 'పెద్ది' రీసౌండ్ ఖాయం!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ వచ్చేసింది. సినిమా ప్రమోషన్లకు ఒక గ్రాండ్ మ్యూజికల్ ఈవెంట్‌తో కిక్ ఇచ్చేందుకు చిత్రబృందం సిద్ధమైంది. ఈ మేరకు మే 23న మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది.

'సౌండ్ ఆఫ్ పెద్ది' పేరుతో జరగనున్న ఈ ఈవెంట్‌లో భాగంగా సినిమాలోని ఒక ప్రత్యేక గీతాన్ని పరిచయం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆకర్షణగా సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ నిలవనున్నారు. ఆయన ఈ వేదికపై లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నట్లు మేకర్స్ తెలిపారు. దీంతో ఈ ఈవెంట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్‌తో పాటు జగపతి బాబు, బొమన్ ఇరానీ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ స్పష్టం చేసింది. భోపాల్ ఈవెంట్‌తో సినిమా ప్రచార కార్యక్రమాలు ఊపందుకుంటాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు.కాగా, మే 18న పెద్ది ట్రైలర్ రిలీజ్ అవుతున్న సంగతి తెలిసిందే. ముంబైలో పెద్ది ట్రైలర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా నిర్వహించనున్నారు. దీంతో ఈ చిత్రం ప్రమోషన్స్ అధికారికంగా ప్రారంభం కానున్నాయి.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com